వుదయం

కొమురం భీమ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఏఐఎఫ్ టి యు.రాష్ట్ర నాయకుడు చంద్రగిరి.శంకర్.

భూపాలపల్లి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

కొమురం భీమ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆదివాసీలు, కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐఎస్టియు రాష్ట్ర నాయకుడు చెంద్రగిరి శంకర్ పిలుపునిచ్చారు. కొమురం భీమ్ 126వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, నిజాం పాలనలో ఆదివాసీలపై జరిగిన అన్యాయాలు, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా కొమురం భీమ్ ధైర్యంగా పోరాడారని గుర్తుచేశారు.

జల్-జంగల్-జమీన్ నినాదంతో చరిత్రాత్మక పోరాటం

ఆదివాసీలకు భూమి, అడవి, నీటిపై హక్కులు ఉండాలని నినదిస్తూ కొమురం భీమ్ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. తమ హక్కుల కోసం ఆదివాసీ సమాజాన్ని చైతన్యపరిచి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి గొప్ప స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. హక్కుల సాధన కోసం ఐక్యత, ధైర్యం, పోరాట పటిమ ఎంత ముఖ్యమో కొమురం భీమ్ జీవితం తెలియజేస్తుందని వివరించారు.

అణగారిన వర్గాల హక్కుల కోసం ఉద్యమించాలి

సమాజంలో నేటికీ కార్మికులు, పేదలు, ఆదివాసీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని శంకర్ పేర్కొన్నారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితులు కల్పించడంతో పాటు, ఆదివాసీల భూమి హక్కులు, జీవనోపాధి, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల పరిరక్షణకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రమజీవుల హక్కులను కాపాడేందుకు కార్మిక సంఘాలు మరింత బలంగా పని చేయాలని అన్నారు.

కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, పేదలు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందినప్పుడే సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హక్కుల కోసం ప్రశ్నించడం, అన్యాయాన్ని ఎదిరించడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉన్న హక్కు అని తెలిపారు.

కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలి

కొమురం భీమ్ ఆశయాలు కేవలం జయంతి వేడుకలకే పరిమితం కాకుండా, ఆచరణలో కొనసాగాలని శంకర్ అన్నారు. ఆయన త్యాగాలను స్మరించుకుంటూ యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, ఆదివాసీలు, కార్మికులు, పేదల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కలిగిన సమాజ నిర్మాణమే కొమురం భీమ్‌కు అర్పించే నిజమైన నివాళి అని ఏఐఎస్టియు రాష్ట్ర నాయకుడు చెంద్రగిరి శంకర్ పేర్కొన్నారు.

పిట్లం మండలంలో ఘనంగా పీఏసీఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం

రైతు సంక్షేమమే లక్ష్యంగా.. సహకార రంగ అభివృద్ధే ధ్యేయంగా నూతన చైర్మన్ బాధ్యతల స్వీకరణ!జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి DCC అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ముఖ్య అతిథులుగా హాజరు!

వేదిక: సాయి గార్డెన్, పిట్లం

పిట్లం,22అక్టోబర్(వుదయం) :

మండలంలోని చిల్లర్గి పీఏసీఎస్ నూతన చైర్మన్‌గా ధర్మరెడ్డి గారి రాంరెడ్డి (అడ్వకేట్) గారు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం పిట్లంలోని సాయి గార్డెన్‌లో ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు గారు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ గారు ముఖ్య అతిథులుగా హాజరై నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

రైతు సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత!

ఈ సందర్భంగా సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రైతుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయ రంగ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతన నాయకత్వంలో సహకార సంఘాలు మరింత అభివృద్ధి సాధించి, రైతుల సంక్షేమానికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్‌కు అభినందనలు తెలియజేశారు. నూతన చైర్మన్ ధర్మరెడ్డి గారి రాంరెడ్డి (అడ్వకేట్) గారికి మరియు పాలకవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు! రైతు సంక్షేమం మన లక్ష్యం.. సహకార రంగ అభివృద్ధి మన ధ్యేయం.. ప్రజా సేవ మన బాధ్యత!

అన్నారంలో క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

మహాదేవపూర్, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

అన్నారం గ్రామంలో నిర్వహించిన వెన్నపు రెడ్డి లచ్చిరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగిందని కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ మంచినీళ్ల దుర్గయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కం అశోక్, టోర్నమెంట్ నిర్వాహకులు వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి, మంచినీళ్ల హరీష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ ఎన్నిక ప్రభాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐ. పి. రాజ్ కుమార్ కు మర్యాదపూర్వకంగా సన్మానం

ఏనుగల్లు బిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ కానిగంటి విజయ్ కుమార్

పర్వతగిరి , అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి నూతన ఎస్ఐ. పి.రాజ్‌కుమార్ లను బిఆర్ఎస్ పార్టీ ఏనుగల్లు ఉపసర్పంచ్ కానిగంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజ్‌కుమార్‌కు నాయకులు

శుభాకాంక్షలు తెలియజేశారు.పర్వతగిరి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని వారు పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలోఏనుగల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ ,జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం జిల్లా కోశాధికారి అరిగెల రామకృష్ణ ,మండల బీఆర్ఎస్ నాయకులు గూడ నరేందర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, అక్టోబర్ 22 (వుదయం ఏలేకరి):

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పిలుపునిచ్చారు గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, తమ పరిధిలోని ప్రతి గ్రాడ్యుయేట్‌ను వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును నమోదు చేసుకునేలా కృషి చేయాలని, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. ఈ ప్రక్రియను బాధ్యతగా నిర్వహిస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు.

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు పండుగ సాయన్న

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల జిల్లా,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి):

పెత్తందారులు, భూస్వాములు, జమీందారీ వ్యవస్థతో పాటు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న జయంతి వేడుకలకు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అణచివేతను ఎదిరించి పోరాడిన ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలిపారు. తెలంగాణ ప్రజావీరుడుగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి కృషి చేశారని, ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలోని పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడిన ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మహనీయులు చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, సేవాభావం, పేదల పట్ల మానవత్వం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ సిఈఓ గణపతి, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ కంఠమహేశ్వరగౌడ యూవజన సంఘము నూతన కమిటీ ఎన్నిక.

ఖానాపురం, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వరగౌడ యూవజన సంఘము నూతన కమిటీని తనుకున్నట్లు గౌడ సంఘం బాధ్యులు తెలిపారు. శ్రీ కంఠమహేశ్వరగౌడ యూవజన సంఘము నూతన అధ్యక్షుడు మండల అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీనాథ్ గౌడ్, ఉపాధ్యక్షుడు వోడాపెల్లి ప్రవీణ్ గౌడ్, సహాయకార్యదర్శి పెరుమాండ్ల ప్రకాష్ గౌడ్, ముఖ్య సలహాదారులు పొలాగని జితేందర్ గౌడ్, ఆకుల ఉపేందర్ గౌడ్, ముంజల రాజేందర్ గౌడ్, బత్తిని వెంకటేష్ గౌడ్, బత్తిని రాంబాబుగౌడ్, బీమగాని నరేష్ గౌడ్, గోడిశాల దేవేందర్ గౌడ్ కమిటీ సభ్యులు తండా ప్రకాష్ గౌడ్, నాగేల్లి రాహుల్ గౌడ్, పాముకుంట్ల సంతోష్ గౌడ్, ఎలికట్టే రానాప్రతాప్ గౌడ్, తండా నవీన్ గౌడ్ తదితరులు అనుకున్నట్లు తెలిపారు. సందర్భంగా సంఘము నూతన అధ్యక్ష, కార్యదర్శులు

మాట్లాడుతూ గౌడ సంఘాన్ని అభివృద్ధి చేస్తూ, సంఘాన్ని బలోపేతం చేయడానికి మా వంతు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.

ఒంటి కాలీపై నిలబడి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల వినూత్న నిరసన

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్

వరంగల్, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి) :



నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ఉద్యోగులు ఒంటి కాలీపై నిలబడి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా NHM రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న 78 కేడర్ల ఉద్యోగులను ఎలాంటిషరతులు లేకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రమాదవశాత్తు ఉద్యోగి మరణిస్తే రూ.10 లక్షల పరిహారం అందించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ బిఆర్ ఎస్ నాయకుడు, NMA మాజీ అధ్యక్షుడు డాక్టర్ పులి సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న సుమారు 17,000 మంది NHM ఉద్యోగులకు 100% గ్రాస్ శాలరీ, వార్షిక ఇంక్రిమెంట్లు, హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ప్రయోజనాలు కల్పించాలని, మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోరికలను తీర్చకపోతే రానున్న రోజుల్లో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో

డాక్టర్ మోహన్ రావు, బిబికె ఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి. రవీందర్, డైక్ మేనేజర్ మేర్గు అనిల్ కుమార్, పలువురు డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసీ సిబ్బంది, ANMలు సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో రైతులకు అందుబాటులో సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు

ఏఈఓ చందన.

ఖానాపురం, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో రైతులకు కావలసిన మొక్కజొన్న విత్తనాలు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల ఏఈఓ చందన రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ నుండి రైతులకు కావలసిన మొక్కజొన్న విత్తనాలు డిహెచ్ఎం 206 హైబ్రిడ్ మొక్కజొన్న రకము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలుపుతూ, నాలుగు కిలోల సంచికి 760 రూపాయలు ధర కాగా సబ్సిడీపై 380 రూపాయలకు రైతులకు అందజేస్తున్నట్లు తెలుపుతూ, సబ్సిడీ మొక్కజొన్న సంచులను తీసుకువెళ్లే రైతులు పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్, అటవీ హక్కు పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, సెల్ ఫోన్ నెంబర్ ను మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా గ్రామ దేవత ప్రక్కనే ఉన్న ఆగ్రోస్ రైతుసేవా కేంద్రం ప్రొపరేటర్ కన్నె శ్రీనుకు జిరాక్స్ పేపర్లను అందజేసి మొక్కజొన్న సంచులు కావలసిన రైతులు తీసుకువెళ్లాలని తెలుపుతూ కేవలం 125 ప్యాకెట్లు మాత్రమే ప్రస్తుతం సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు ఏఈఓ తెలిపారు.

స్వర్ణకార శంఖారావాన్ని విజయవంతం చేయాలి

జిల్లా అధ్యక్షులు

రామగిరి సదానంద చారి

భూపాలపల్లి, అక్టోబర్ 22 (వుదయం ఏలేకరి):

స్వర్ణకారుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఈ నెల 24న నిర్వహించనున్న స్వర్ణకార శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానంద చారి స్వర్ణకారులకు పిలుపునిచ్చారు.విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్వర్ణకార సంఘం జిల్లా నాయకులతో కలిసి స్వర్ణకార శంఖారావం గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రామగిరి సదానంద చారి మాట్లాడుతూ, స్వర్ణకారుల సంక్షేమం, వృత్తి పరిరక్షణ, హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు శంఖారావం కార్యక్రమం వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.జిల్లాలోని స్వర్ణకారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి జీ .ఓ . మాఎస్ . నెం . 272ను సవరించి అమలు చేయాలి అన్నారు 50 సంవత్సరాలు నిండిన స్వర్ణకార వృత్తిదారులకు నెలకు రూ. 5,000 పింఛన్ అందించాలని అన్ని బ్యాంకుల

ఆఫీసర్లకు, సిబ్బందికి అవగాహన కల్పించి స్వర్ణకారులకు సమాంతర కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 24వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ ప్రాంతంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా నాయకులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.

రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీల నియామకం

నర్సంపేటకు పోచంపల్లి, భూపాలపల్లికి మాజీ ఓడిసిఎంఎస్

చైర్మన్ గూగులోతు.

ఖానాపురం, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇన్‌చార్జీలను నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి. నర్సంపేట పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిగా ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్‌లను బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నియమించినట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిలుగా నియమితులైన ఎమ్మెల్సీ పోచంపల్లికి, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ కు నర్సంపేట డివిజన్లోని 6 మండలలోని ఆయా గ్రామాలలోని తండాలలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పట్టభద్రులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలి

డాక్టర్ బానోత్ సారంగపాణి

నల్లబెల్లి, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని బీఆర్ఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి పిలుపునిచ్చారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు. నల్లబెల్లి మండలం రుద్రగూడెం పెద్ద తండాలో స్నేహ బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన డివిజన్ స్థాయి దసరా క్రీడా పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సారంగపాణి విజేత జట్లకు బహుమతులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభవంతులైన క్రీడాకారులకు సరైన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో సత్తా చాటుతారని అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని వివిధ గ్రామాల యువతను ఒకే వేదికపైకి తీసుకొచ్చి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, ఆయన ఆశయాల సాధనకు యువత సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయని చెప్పారు.పోటీలను విజయవంతంగా నిర్వహించిన స్నేహ బంజారా యూత్ అసోసియేషన్ నిర్వాహకులను, సహకరించిన దాతలను అభినందించారు.

క్రీడల్లో విజేతల ప్రతిభ

డివిజన్ స్థాయి కబడ్డీ పోటీల్లో అశోక్ నగర్ జట్టు ప్రథమ స్థానం, గొల్లపల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ పోటీల్లో రుద్రగూడెం జట్టు విజేతగా నిలవగా, కొండాపూర్ జట్టు రెండో స్థానాన్ని దక్కించుకుంది. క్రికెట్ పోటీల్లో నర్సంపేట జట్టు ప్రథమ స్థానం, దుగ్గొండి జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. విజేతలకు ముఖ్య అతిథి డాక్టర్ బానోత్ సారంగపాణి బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరాల ప్రతాప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, స్నేహ బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా,అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పండుగ సాయన్న సమాజంలోని పేదలు, బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాట స్ఫూర్తి, సమాజం పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, కుల సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసిన ఎన్ హెచ్ ఎం జేఏసీ నేతలు

ధర్మసాగర్ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో గత పది రోజులుగా కొనసాగుతున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె, ఉద్యోగుల సమస్యలు, ప్రధాన డిమాండ్లపై రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మెంబెర్ అఫ్ పార్లమెంట్ రాజ్య సభ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని, ప్రిన్సిపల్ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా మేదం ని ఎన్ హెచ్ ఎం జేఏసీ నాయకులు కలిసి చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్

అర్హులకు సంక్షేమం.. అభివృద్ధికి ప్రాధాన్యం!

-- ఏడాది పాలనలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ముద్ర

-- విద్య, వైద్యం, వ్యవసాయం, పర్యాటక రంగాలపై ప్రత్యేక దృష్టి

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 22 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలో సంక్షేమ పథకాలు అర్హులకు అందించడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే లక్ష్యంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముందుకు సాగుతున్నారు. 2025 అక్టోబరు 23న బాధ్యతలు స్వీకరించిన ఆమె ఏడాది పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, పర్యాటక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించారు, అర్హులకు సొంతింటి కల నెరవేర్చేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ పనుల వేగం పెంచుతున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సాయం సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏడాదిలో 3 వేలకుపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా కృషి చేశారు.

విద్యకు ప్రాధాన్యం..

ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ విద్యార్థుల హాజరు, బోధన, భోజన నాణ్యతను పరిశీలిస్తున్నారు. బాలికల వసతి గృహాల్లో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఫ్రీజర్లు, ఇతర మౌలిక వసతులు కల్పించారు. జిల్లాలో 586 అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధితో పాటు పోషకాహారంపై అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.

వైద్య సేవలపై నిఘా...

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, సిబ్బంది హాజరు, గర్భిణుల సంరక్షణపై పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. 2025 అక్టోబరు నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ వైద్య సంస్థల్లో 3,344 ప్రసవాలు జరిగాయి. గర్భిణుల నమోదు 95 శాతానికి చేరింది. టీబీ బాధితులకు పోషకాహార కిట్లు పంపిణీ చేయించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగం తగ్గించే పంటల సాగును ప్రోత్సహిస్తున్నారు. వరికి ప్రత్యామ్నాయంగా పప్పు దినుసులు, కూరగాయలు, ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలో కొత్తగా 700 ఎకరాలకు పైగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టారు.

రాజన్న ఆలయ అభివృద్ధికి ఊతం...

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ, బద్ది పోచమ్మ ఆలయం, 80 అడుగుల రహదారి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ వేగవంతం చేస్తున్నారు. గుడి చెరువు సుందరీకరణ, నాంపల్లి గుట్టపై విమానం ఏర్పాటు వంటి పర్యాటక అభివృద్ధి పనులపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. అలాగే గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, మహిళా సంఘాల భవనాల నిర్మాణం, ధాన్యం నిల్వకు గోదాముల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులను సమన్వయం చేస్తూ పనుల పురోగతిని సమీక్షిస్తున్నారు.

విద్య, వైద్యం నుంచి సంక్షేమం, వ్యవసాయం వరకు వివిధ రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిపాలన కొనసాగుతోంది.

రైస్ మిల్లుల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి — కలెక్టర్

రెండు, మూడు రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే నిబంధనల ప్రకారం ఆస్తులు, బ్యాంకు ఖాతాలు సీజ్ చేయాలి

డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలి

పెద్దపల్లి, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

రైస్ మిల్లుల నుంచి రావాల్సిన బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములతో కలిసి సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బకాయిలు చెల్లించని డిఫాల్టర్ రైస్ మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను గుర్తించాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లోగా బకాయిలు చెల్లించని పక్షంలో రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా సంబంధిత రైస్ మిల్లుల ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సంబంధిత రైస్ మిల్లర్లు, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల లావాదేవీలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్ల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డి.సి. ఓ.శ్రీమాల, ఆర్డీఓ గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం సహాయనిధి అండ

111 మంది లబ్ధిదారులకు 52.04 లక్షల రూపాయల చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు జిల్లా పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 111 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన. 52 లక్షల 4 వేల 450 రూపాయల విలువైన చెక్కులను జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు చికిత్స ఖర్చుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ భరోసా కల్పిస్తోందని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి పాక్స్ చైర్మన్ దామోదర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ గట్టు సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి: జిల్లా చైర్మన్ సంగనబట్ల దినేష్

ధర్మపురి, అక్టోబర్22 (వుదయం ప్రతినిధి):

జగిత్యాల జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్ స్పష్టం చేశారు. ధర్మపురి పట్టణంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జా జాల రమేష్ ఆధ్వర్యంలో చైర్మన్ దినేష్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు స్థానిక నాయకులు, అభిమానులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ దినేష్ ఆయు రారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుంట సుధాకర్, మాజీ మార్కెట్ కమి టీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు,మాజీ ఎంపీటీసీ ముత్తినేని మల్లేశం,మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్,శ్రీ లక్ష్మీనరసిం హ స్వామి ఆలయ మాజీ ధర్మకర్తలు ఏదులపురం మహేందర్‌చారి,బాధనేని సత్యనారాయణ, కోస్న బుచ్చిరెడ్డి, జ క్కుల తిరుపతి,ముత్యాల రవీందర్,ఎర్ర మధు,న్యాయవాది కలమడుగు హరిప్రసాద్, రాజారాపు నాగేందర్, చెన్నోజి నరేష్ తదితరులు.

భూ రీ-సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల /అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

భూ రీ–సర్వే, భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ–సర్వే పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళన, సర్వే ప్రక్రియ అమలు, సర్వే పనులలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూ రీ–సర్వే ప్రక్రియను సమర్థవంతంగా, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తాండూర్ మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తాండూర్ మండల పరిధిలో చేపట్టిన భూ రీ–సర్వే పనుల పురోగతి, భూభారతి పథకం క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. భూ రికార్డులకు సంబంధించిన సమస్యలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా భూ రీ–సర్వే పనులను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు, ప్రజలకు సత్వర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి దుర్గం శేఖర్ ఆర్థిక సాయం

వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడికి రూ.10 వేల అందజేత

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారి సంఘర్ష్ మెరుగైన వైద్యం కోసం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ రూ.10 వేల ఆర్థిక సాయంఅందించారు. ఇంద్రవెల్లి మండలం ప్రబుద్ధనగర్ కాలనీకి చెందిన గైక్వాడ్ సచిన్–సంజన దంపతుల కుమారుడు సంఘర్ష్ వీధి కుక్కల దాడిలో గాయపడిన విషయం వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలుసుకున్న ఆయన స్పందించారు. చిన్నారిని పరామర్శించి, హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక సాయం అందజేశారు.కాలనీలో వీధి కుక్కల సమస్యను పరిష్కరించేందుకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తానని దుర్గం శేఖర్ తెలిపారు.

వీధి కుక్కలను జనావాసాలకు దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు పేర్కొన్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు దుర్గం శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు సోన్ కాంబ్లె జితేందర్, మాజీ అధ్యక్షుడు మనోహర్, డీసీసీ కార్యదర్శి మసూద్ భాయ్, ఉత్తం సూర్యవంశీ, మాధస్తు మహేందర్, ఆడే రఘు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రమోద్ కుమార్ ఖత్రి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ను సమితి సభ్యులతో కలిసి కలిసిన ప్రమోద్ కుమార్ ఖత్రి.. శాలువాతో సత్కరించి పూలగుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాజర్షి షాను కలిసి శాలువాతో సత్కరించి, దసరాశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు నెయ్యితో తయారు చేసిన స్వీట్లు తినిపించారు. మంగళవారం డైట్ మైదానంలో సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడు కలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసుశాఖ అందించిన బందోబస్తు, సహకారానికి ప్రమోద్ కుమార్ ఖత్రి ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల విశేషాలను కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. సమయాభావం కారణంగా దసరా వేడుకలకు హాజరుకాలేకపోయానని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఇకపై సమితి నిర్వహించే కార్యక్రమాలకు తప్పకుండా హాజరవుతామని ఎస్పీ తెలిపారు.సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన దుర్గామాత నిమజ్జనోత్సవాలు..

క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)22 అక్టోబర్ 2026

భైంసా పట్టణంలో దుర్గామాత నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయి. భక్తులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS స్వయంగా భైంసాలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని, శోభాయాత్ర మార్గాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నిమజ్జన ప్రదేశాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పర్యవేక్షించారు.భైంసా పట్టణాన్ని నాలుగు సెక్టార్లుగా విభజించి పంజేసా మసీదు, పురాణ బజార్, బ్రాహ్మణ గల్లి, బట్టి గల్లి, కిసాన్ గల్లి, పిపిరి కాలనీ, కుబేర రద్దా, పంజేసా చౌక్ తదితర ప్రాంతాల్లో పోలీసులను నియమించారు. ట్రాఫిక్ నియంత్రణ, పుషింగ్ పార్టీలు, రూఫ్‌టాప్ బందోబస్తు, బైక్ పెట్రోలింగ్, స్టాటిక్ బందోబస్తు వంటి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.భైంసాతో పాటు ముధోల్ పట్టణంలోనూ జిల్లా ఎస్పీ స్వయంగా పర్యటించి దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించి,భద్రతా చర్యలను పర్యవేక్షించారు. రెండు పట్టణాల్లోనూ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి.బందోబస్తులో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన భక్తులు, మండపాల నిర్వాహకులు, ప్రజలకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమాల్లో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, IPS, పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వీరుడు పండుగ సాయన్న

కలెక్టరేట్ లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

జగిత్యాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

నిజాం నిరంకుశత్వానికి భూస్వామ్య వ్యవస్థ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ఆకలితో అలమటించే నిరుపేదల కడుపు నింపిన బహుజన వీరుడు ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ 'పండగ సాయన్న' జయంతి ఉత్సవాలను గురువారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి పెట్టు బడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారి పై తిరుగుబాటు చేశాడన్నారు తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్ కలెక్టరేట్ ఏఓ కిషన్ సిబ్బంది బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూభారతి పెండింగ్ దరఖాస్తులు, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి:

రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్

పెద్దపల్లి, అక్టోబర్, 22 (వుదయం ప్రతినిధి)

భూభారతి దరఖాస్తులు, రీ–సర్వే వివిధ జీఓలకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం భూభారతి పెండింగ్ అంశాలు, హైకోర్టు కేసులు, రీ–సర్వే ప్రోగ్రామ్, జీఓ 59, జీఓ 76 పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై హైదరాబాద్ నుంచి రెవిన్యూ శాఖ కార్యదర్శి డీ.ఎస్ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల రెవిన్యూ అదనపు కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, భూభారతికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైకోర్టు పరిధిలో ఉన్న భూ సంబంధిత కేసుల పరిష్కార ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రీ–సర్వే ప్రోగ్రామ్‌ను వేగవంతం చేసేందుకు గాను ప్రతి మండలానికి రెండు సర్వే బృందాలను కేటాయించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం రీ–సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఓ 59, జీఓ 76లకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులు, అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో జీఓ 59, జీఓ 76 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఒక నిర్దిష్ట కాలమితిలో సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి సమీక్షలో రెవిన్యూ శాఖ కార్యదర్శి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో భూభారతి పెండింగ్ పనులను, రీ–సర్వేను ప్రాధాన్యతా క్రమంలో వేగవంతం చేస్తామని తెలిపారు. మండలాల వారీగా రీ–సర్వే కోసం ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దించి, జీఓ 59, జీఓ 76 పెండింగ్ ఫైళ్లను గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు గంగయ్య, సురేష్ ,కలెక్టరేట్ పరిపాలనాధికారి బి ప్రకాష్, సెక్షన్ పర్యవేక్షకులు ధీరజ్, విజయ్, ఈశ్వర్ సంబంధిత రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నరసింహాని సేవలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ దినేష్



ధర్మపురి, అక్టోబర్22 (వుదయం ప్రతినిధి):

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగ నభట్ల.దినేష్ తన జన్మదినాన్ని పుర స్కరించుకుని, గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేదపండితులు, అర్చకులు ఆయనకు వేద మంత్రోచ్చారణల తోఆ శీర్వచనా లు అంద జేశారు.అనంతరం దేవస్థానం పక్షాన స్వామివారి శేషవస్త్రాన్ని, ప్రసా దాన్ని దేవస్థానం సూపరిం టెండెంట్ అల్వాల శ్రీనివాస్ ఆయనకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ముఖ్య అర్చకులు రమణయ్య, అర్చకులు నంబి.నరసింహమూర్తి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న: కలెక్టర్

కరీంనగర్ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి):

నిజాం కాలంలో పెత్తందార్ల అన్యాయాలకు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్, డీఆర్వో స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

వెల్దండ అక్టోబర్ 23 (వు దయం)దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఉత్సవాలకు బతుకమ్మ కుంట వద్ద గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు కుంటను పూలదండలతో అలంకరించారు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్యాండ్ మేళాలతో బతుకమ్మలతో తరలి వెళ్లారు అనంతరం బతుకమ్మ కుంటలో నిమజ్జనం కావించారు కుంట వద్ద వేద పండితులతో ప్రత్యేక గౌరమ్మ పూజలు నిర్వహించారు అంతకుముందు బుధవారం రాత్రి ఎదుర్కొల్లు కార్యక్రమాన్ని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జరుపుకున్నారు మూడు రోజులపాటు దసరా పర్వదిన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ఉత్సవాలకు గతానికి భిన్నంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం పట్ల గ్రామ సర్పంచు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ను కార్యవర్గాన్ని గ్రామస్తులు అభినందించారు

బోరు వేయాలన్నా అనుమతి తప్పనిసరి : తహశీల్దార్

మాగనూర్ అక్టోబర్ 22 (వుదయం న్యూస్)
మాగనూర్ సూర్య న్యూస్
మండల వ్యాప్తంగా అనుమతి లేకుండా ఎలాంటి బోరు బావులు తవ్వకూడదని మాగనూర్ తహశీల్దార్ రెహమాన్ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశాల మేరకు గురువారం తహశీల్దార్ ఒక ముఖ్యమైన ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు.ప్రస్తుతం 'ఎల్ నినో' ప్రభావం వల్ల వర్షపాతం గణనీయంగా తగ్గిందని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగుకి పడిపోయాయని తహశీల్దార్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రానున్న రోజుల్లో తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉన్నందున, మండల ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.అత్యవసరంగా తాగునీటి అవసరాల కోసం బోరు వేయాలనుకునే వారు ముందుగా తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం, నారాయణపేట జిల్లా భూగర్భ జల అధికారికి ఆర్జీ సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.సంబంధిత అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన మరియు అధికారిక అనుమతులు లభించిన తర్వాత మాత్రమే బోరు వేయడానికి వీలుంటుందని తహశీల్దార్ తెలిపారు.వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ పంటల సాగు కోసం కొత్తగా ఎలాంటి బోరు బావుల తవ్వకాలకు అనుమతులు జారీ చేయడం జరగదని తహశీల్దార్ స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా బోర్లు వేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరించారు.కావున మండల పరిధిలోని ప్రజలు మరియు రైతన్నలు ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత....

ఆర్థికసాయం అందజేస్తున్న తోటి స్నేహితులు....

వుదయం న్యూస్ శివ్వంపేట, అక్టోబర్ 22.....
ఆపదలో ఉన్న మిత్రుల కుటుంబానికి అండగా నిలిచి 1992-93 పదో తరగతి బ్యాచ్ మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన గుండ నర్సింలు గత ఆగస్టు 19న గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో నాటి పదో తరగతి బ్యాచ్ మిత్రులు గురువారం ఆయన భార్య గుండ పద్మ, కుమారుడు గుండ యశ్వంత్ లను కలిసి రూ. 60 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గత నెల రోజుల క్రితం చత్రి నగేష్ రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆయనను పరామర్శించి రూ. 25వేల ఆర్థికసాయం అందజేశారు. కష్టకాలంలో మిత్రుల కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఆర్థిక సహాయం అందించినట్లు ఈ సందర్భంగా వారు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకాళ్ల నవీన్ తో పాటు బ్యాచ్ మిత్రులు బ్రహ్మానందరెడ్డి, బాణపురం శంకర్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ, బల్ సింగ్, రవి, రవీందర్, రామకృష్ణరెడ్డి, కిరణ్ కుమార్, శివాజీ, నగేష్, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, షరీఫ్, రామారెడ్డి, తాహిర్ అలీ, సురేందర్ రెడ్డి, బల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మల నిమజ్జనం

అచ్చంపేట, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో, శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పది రోజులుగా పూజలందుకున్న బతుకమ్మలను బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు.పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మలు,
కోలాటాలతో ఆలయ కోనేరులో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు పులిజాల కల్యాణి, శివాలయ అధ్యక్షులు దాసు నాగరాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, చిలువేరు శ్రావణి, కోట ప్రశాంతి, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, గంజి జగదీశ్వర్, ఇమ్మడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యువతను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు

మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పటేల్

కోహెడ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి) : ధర్మసాగర్‌పల్లి గ్రామంలో దసరా సందర్భంగా జరిగిన ఘటనపై వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని, యువతను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని యువతకు క్షమాపణ చెప్పాలని కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పటేల్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ధర్మసాగర్‌పల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఫొటోలను మహిషాసురుని రూపంలో ఉంచి దహనం చేయడం చట్టవ్యతిరేక చర్య అని ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల చర్యలపై వాస్తవాలు తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.వీడియోలో కనిపించిన వారిని కాకుండా, ఇతరులను కూడా కేసుల్లో ఇరికించకుండా చూడాలని కొందరు నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో, ఘటనలో ప్రమేయం ఉన్న వారిపైనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిపై మాత్రమే కేసులు నమోదు చేశారని, మిగతా వారిపై కేసులు పెట్టలేదంటూ యువతను రెచ్చగొట్టే రీతిలో మాట్లాడటం సరికాదన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజలు గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యేకు సూచించారు. తమ పార్టీలోనూ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగాలు ఉన్నాయని, అయితే తాము యువతను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించబోమని స్పష్టం చేశారు.గతంలో వింజపల్లి గ్రామంలో ఓ వితంతువు పెన్షన్ సమస్యపై ప్రశ్నించిన సందర్భంలో తనతో పాటు మరికొందరిపై అక్రమ కేసులు పెట్టించారని శెట్టి సుధాకర్ పటేల్ ఆరోపించారు. ప్రస్తుతం జరిగిన ఘటనపై కూడా పూర్తి వివరాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తన వ్యాఖ్యలను రేపటిలోగా వెనక్కి తీసుకుని యువతకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తలెత్తే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బందెల సుజాత బాలకిషన్, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ కరివేద చంద్రారెడ్డి, మంద ధర్మయ్య, దొమ్మాట జగన్ రెడ్డి, వేల్పుల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ నాయకుడు చింతకింది శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివారెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు నవత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆవుల మహేందర్, గుండారెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జప రాజిరెడ్డి, గాజుల రవీందర్, యూత్ కాంగ్రెస్ నాయకుడు మంద వంశీ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి

జోగిపేట, ఉదయం: జోగిపేట గంజి మైదానంలోని వ్యవసాయ మార్కెట్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.పభుత్వం సాధారణ రకం వడ్లకు క్వింటాల్‌కు రూ. 2,461 గ్రేడ్-ఏ రకం వడ్లకు రూ. 2,441మద్దతు బోనస్ 500 రూపాయలుధర ప్రకటించిందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాన్ని నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతుల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆందోల్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి, డీసీసీబీ బ్యాంకు ప్రతినిధి, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేశం, కాండే చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దశరథ్, అనసూయమ్మ, బాలయ్య, వీరమణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌నినో పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దౌల్తాబాద్ అక్టోబర్ 22 (వుదయం)
రైతువేదికలో సబ్సిడీ విత్తనాల పంపిణీ ప్రారంభం
దౌల్తాబాద్ ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి రైతులకు పలు సూచనలు చేశారు.
నేల ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయంలో నేల ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని, శాస్త్రవేత్తల సూచనల మేరకు అవసరమైన మోతాదులోనే ఎరువులను వినియోగించాలని సూచించారు. పప్పుధాన్యాల సాగుతో నేలలో నత్రజని స్థిరీకరణ జరిగి భూసారం మెరుగుపడుతుందని, అందువల్ల పప్పుధాన్యాల సాగును విస్తరించాలని కోరారు. 'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా ప్రతి రైతువేదికలో నేల ఆరోగ్యంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించాలి

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు. ఒకటి, రెండు తడులతో పండే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని, తక్కువ నీటితో మెరుగైన ఫలితాలు సాధించే ఇజ్రాయెల్ తరహా వ్యవసాయ విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. త్వరలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పంట వ్యర్థాలను పొలాల్లో తగులబెట్టకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసం అందుబాటులో ఉండేలా రైతులు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.
పత్తి మద్దతు ధర క్వింటాకు రూ. 8,667
పత్తి రైతులు దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. పత్తికి క్వింటాకు రూ. 8,667 మద్దతు ధర ఉన్నట్లు పేర్కొంటూ, రైతులు తమ పంటను విక్రయించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.
సబ్సిడీపై విత్తనాల పంపిణీ ప్రారంభం
మంత్రి సూచనల అనంతరం దౌల్తాబాద్ రైతువేదికలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ గొల్లపల్లి కనకయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వంద శాతం సబ్సిడీపై ప్రొద్దుతిరుగుడు విత్తనాలు, సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అర్హులైన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు ప్రతులతో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈఓలు) సంప్రదించి విత్తనాలను పొందాలని అధికారులు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడం, రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జె. సాయి కిరణ్, ఏఎంసీ కార్యదర్శి సుగ్రీవ్, ఉప సర్పంచ్ బాలకృష్ణ, ఏఈఓ లు గౌతమి, అభిలాష్, భార్గవి, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి

తెలకపల్లి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి) తెలకపల్లి లో గురువారం పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మత్స్యకార సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పండుగల సాయన్న జీవితం, అనగారిన వర్గాల కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మచ్చకార్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అలైబలై కార్యక్రమం.

పెద్ద శంకరంపేట. అక్టోబర్ 22 (వూదయం) ప్రతినిధి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అలై బలై కార్యక్రమం ఘనంగా జరిగింది విశ్రాంత ఉపాధ్యాయుల సంఘ భవనంలో ఈ కార్యక్రమాన్ని సంఘ అధ్యక్షులు ఎస్ నరసింహులు అధ్యక్షతన ఏర్పాటు చేయగా మండల పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు పాల్గొని ఒకరినొకరు అభినందించుకుంటూ ఆలయ కార్యక్రమాన్ని ఆహ్లాద వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ మండల బిజెపి అధ్యక్షులు శ్రావణ్ కుమార్ హాజరై ఈ ఆనందోత్సవంలో పాలుపంచుకున్నారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విశ్రాంత భవన నిర్మాణం కోసం నాయకులు సహకరించాలని కోరగా పాల్గొన్న పెద్దలు స్థానిక ఎమ్మెల్యే ఎంపీ గార్లకు ఈ విషయం తెలిపి భవన నిర్మాణానికి సహకరిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా లింగారెడ్డిపల్లి సేవా సమితి

– లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్ తోట శ్రీనివాస్ గుప్త.

దౌల్తాబాద్ అక్టోబర్ 22(వుదయం)
ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ లింగారెడ్డిపల్లి సేవా సమితి తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్ తోట శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొత్తోల్ల ఎల్లవ్వ కుటుంబానికి సేవా సమితి ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ తోట శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా నిరుపేద కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడమే లింగారెడ్డిపల్లి సేవా సమితి లక్ష్యమని తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చన్నారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే నినాదంతో సేవా సమితి నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు షాదుల్లా, మాజీ ఎంపీటీసీ స్వామి, వార్డు సభ్యులు మహిపాల్, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, నాగేష్, ఎల్లం, అనిల్, దేవదానం, నవీన్, స్వామి, కృపాకర్, విశాల్త, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు హోమాలు...

వుదయం న్యూస్ శివ్వంపేట, అక్టోబర్ 22 ....
మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ఉన్న శ్రీ గురుపీఠంలో లోకకళ్యాణార్థం వివిధ దేవతామూర్తుల అనుగ్రహం కోసం ప్రత్యేక హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు । శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి, నవగ్రహాలు, శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, శ్రీ ధన్వంతరి, శ్రీ దత్తాత్రేయ స్వామి మూలమంత్ర హోమాలు, శ్రీ సాయినాథుని మూలమంత్ర హోమం, గాయత్రీ హోమంతో పాటు శ్రీ పంచవటి దేవతలు, శ్రీ మహావిష్ణువు, శ్రీకృష్ణుడు, శ్రీ మహాలక్ష్మి, శ్రీ సాయినాథునికి ప్రత్యేకంగా హోమాలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి నర్సయ్య, మాజీ "సర్పంచ్ల స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్ గౌడ్, శివ్వంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ట్రస్టు సభ్యులు సూర్యంకుమార్ గౌడ్, రాజ్యం భిక్షపతియాదవ్, పూజారులు వంశీశర్మ, నటరాజోశర్మ, భక్తులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పండుగ సాయన్న

భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు

జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ మధుమోహన్

గద్వాల, అక్టోబర్ 22 (వుదయం కరస్పాండెంట్)

భూస్వాముల దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా పండుగ సాయన్న నిలిచారని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. బహుజనులకు న్యాయం జరిగేలా సాగించిన మహనీయుల పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ పోరాట యోధుడు పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఐడీఓసీ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బుర్రకథలు, జానపద పాటల ద్వారా కళాకారులు పండుగ సాయన్న జీవిత చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఇలాంటి పోరాట యోధుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. సాయన్న వంటి మహనీయుల జీవితాలు, వారు సాగించిన పోరాటాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ చైర్‌పర్సన్ జయలక్ష్మి, పలువురు కౌన్సిలర్లు, తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్యాయంపై తిరుగుబాటు.. అణగారిన ప్రజల పక్షాన పోరాటం

తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

అన్యాయాన్ని ఎదిరించి, అణగారిన ప్రజల పక్షాన నిలిచిన పోరాట యోధుడు పండుగ సాయన్న అని అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ అన్నారు. తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి సందర్భంగా గురువారం అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం సురేష్ మాట్లాడుతూ.. పండుగ సాయన్న జీవితం అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యానికి, అణగారిన వర్గాల పక్షాన నిలిచే పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, న్యాయం లభించాలనే ఆశయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.మహనీయుల జీవితాలు, వారు చేసిన పోరాటాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పండుగ సాయన్న ఆశయాలను స్మరించుకోవడం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం వంటి విలువలను భావితరాలకు అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రజాక్, డాక్టర్ కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు మౌల, దండోరా నాయకులు ఆంజనేయులు, అశ్వ పెద్దయ్య, పాగుంట అశోక్, వీరేష్ తదితరులు పాల్గొని పండుగ సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు.

పండుగ సాయన్న స్ఫూర్తితో లక్ష సంతకాల మహోద్యమం ప్రారంభం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

రైతులకు సాగునీటి న్యాయం చేయాలని జేఏసీ నాయకుల డిమాండ్

ఐజ, అక్టోబర్ 22 (వుదయంప్రతినిధి)ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, రైతులకు సాగునీటి హక్కును కల్పించాలనే డిమాండ్‌తో ఉమ్మడి మహబూబ్‌నగర్ పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో 'పండుగ సాయన్న స్ఫూర్తితో లక్ష సంతకాల మహోద్యమం' ప్రారంభించారు. గురువారం ఐజ మండల కేంద్రంలోని మేడికొండ చౌరస్తాలో అలంపూర్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ వై. రామ్మోహన్ రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల రైతాంగానికి సాగునీటి విషయంలో తగిన న్యాయం జరగాలని, పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తితో ప్రజలను, రైతులను సమీకరించి లక్ష సంతకాల ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీరందించాలి

అలంపూర్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ వై. రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల రైతాంగానికి నష్టం కలిగించేలా పీఆర్ఎల్ఐ నీటిని నల్గొండ వైపు తరలించే పనులను నిలిపివేసి, ఆ పథకంపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌తో పాటు పీఆర్ఎల్ఐ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆర్డీఎస్, జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చి, ఆయకట్టుకు నీరందించాలని పేర్కొన్నారు. ప్రాజెక్టుల నీటి నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

పీఆర్ఎల్ఐ, లక్ష్మీదేవిపల్లి పనులు వేగవంతం చేయాలి

జేఏసీ వైస్ చైర్మన్ పి. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ 2015లో పనులు ప్రారంభించి మూడేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన పీఆర్ఎల్ఐ ప్రాజెక్టు ఇంకా పూర్తికాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుతో పాటు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను త్వరితగతిన పూర్తి చేసి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

కొత్త ఎత్తిపోతల పథకాలు చేపట్టాలి

ఐజ మండల జేఏసీ కన్వీనర్ సీహెచ్ హనుమంతు మాట్లాడుతూ కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల నుంచి గట్టు ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాలని, కృష్ణా-భీమా ప్రాంతంలో నీటి వినియోగానికి సంబంధించి ప్రతిపాదనలు అమలు చేయాలని కోరారు. జీవో 72 ప్రకారం తగిన చర్యలు చేపట్టడంతో పాటు వెల్టూరు--గొందిమల్ల బ్యారేజీ నిర్మాణం, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో చంద్రసాగర్, అమరాబాద్ లిఫ్టుల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

చెరువులను పునరుద్ధరించి ఆయకట్టుకు నీరందించాలి

పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాత చెరువులను పునరుద్ధరించాలని, బాల్మూరు మండల రైతాంగానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని కోరారు. దుందుభి నదిపై చిన్నచిన్న బ్యారేజీలు నిర్మించి, కుడి, ఎడమ వైపులా భూములకు, భక్తలింగాయపల్లి వరకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు.

నిర్వాసితులకు పునరావాసంలో సమన్యాయం చేయాలి

ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టుల కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు పునరావాసం, పునర్నిర్మాణం (ఆర్అండ్ఆర్) విషయంలో జిల్లాల మధ్య, ప్రాజెక్టుల మధ్య వివక్ష లేకుండా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణ జిల్లాలకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. లక్ష సంతకాల మహోద్యమానికి ఆర్డీఎస్ పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు పెద్దఎత్తున మద్దతు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అలంపూర్ తాలూకా జేఏసీ చైర్మన్ వై. రామ్మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ పి. గోపాల్ రెడ్డి, సీహెచ్ హనుమంతు, విజయకుమార్, విజయభాస్కర్ రెడ్డి, ఐజ మండల జేఏసీ చైర్మన్ ఎండీ మహబూబ్ పాషా, వివిధ గ్రామాల పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

నారాయణపేట టౌన్ అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి)

ముదిరాజుల ఐక్యతను చాటి పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం ముదిరాజుల అదృష్టం అని పండుగసాయనను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నారాయణపేట అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న కుస్తీ పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన సంఘటనలు తన చిన్నతనంలో విన్నానని అదనపు కలెక్టర్ శ్రీను ముదిరాజులకు గుర్తు చేశారు. కోసం నిరంతరం పోరాడిన పండుగ సాయన్న వేడుకలను నేడు కలెక్టరేట్ కార్యాలయంలో జరుపుకోవడం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం గొప్ప విషయం అన్నారు.గ్రామాలలో ప్రజలను అనేక రకాలుగా దోపిడీ చేస్తూ భూస్వాములు దొరలు పెత్తందారుల ఆధిపత్యం చలాయిస్తున్న రోజులలో పండుగలు సాయన్న వారిపై దళాని ఏర్పాటు చేసుకుని దాడి చేసి వారిని తరిమికొట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అంతేకాక సొంతంగా ఆయుధాలు తయారు చేసుకొని దొరలు భూస్వాముల సంపన్న వర్గాల గోదాములపై పడి వాటిని పగలగొట్టి ధాన్యం బస్తాలను బయటకు తెచ్చి నిరుపేదలకు అన్నం పెట్టి కడుపు నింపి ఆకలిగా ఉన్న అనర్తులకు ఆపద్బాంధవుడుగా నిలిచిన పండుగల సాయన్నను నేడు స్మరించుకోవడం ముదిరాజ్ సంఘానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఆకుల బాలప్ప, ఎల్ఐసి లక్ష్మణ్ ,పాండు, గుడిసె నరసింహులు, జనార్ధన్, డాక్టర్ కాకర్ల భీమయ్య, సంతోష్ కుమార్, బావనపల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్, సంక్లాపురం మల్లేష్ ,పోలేమోని గోవింద్ లతోపాటు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సేవలపై అధికారుల నజర్!

అయిజ, మల్దకల్ పీహెచ్‌సీల్లో ఆకస్మిక తనిఖీలు

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు..

అర్హులందరికీ వైద్యం అందాలి: డాక్టర్ అస్గర్ అలీ

అయిజ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వ వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి.. ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యానికి తావుండకూడదు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టారు. డీఎంహెచ్ఓ డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అస్గర్ అలీ అయిజ, మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించి, వైద్య సేవల నిర్వహణపై పలు సూచనలు చేశారు.టీకాల పంపిణీలో అప్రమత్తత అవసరంచిన్నారులు, గర్భిణులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని అధికారులకు సూచించారు. యూ-విన్ పోర్టల్‌లో నమోదు, టీకాల సెషన్ల నిర్వహణ, వ్యాక్సినేషన్ రికార్డులను పరిశీలించారు. వ్యాక్సిన్ల నిల్వలు, గడువు తేదీలు, కోల్డ్ చైన్ నిర్వహణను తనిఖీ చేసి, టీకాలు నిర్దేశిత ఉష్ణోగ్రతలో భద్రపరిచేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యానికి ప్రాధాన్యంగర్భిణుల నమోదు, ప్రసవపూర్వ పరీక్షలు, హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, ప్రసవానంతర సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కుటుంబ నియంత్రణ పద్ధతులపై దంపతులకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన వైద్య సలహాలు అందించాలని సూచించారు.మధుమేహం, రక్తపోటుపై ప్రత్యేక నిఘా క్షయ, కుష్ఠువ్యాధుల అనుమానిత కేసులను గుర్తించి, అవసరమైన పరీక్షలు నిర్వహించి, బాధితులకు సకాలంలో చికిత్స అందించాలని స్పష్టం చేశారు. జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్లు పైబడిన అర్హులందరికీ మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలు నిర్వహించాలని, వ్యాధులు గుర్తించిన వారికి నిరంతర చికిత్స అందేలా చూడాలని సూచించారు.పరిశుభ్రత, సిబ్బంది పనితీరుపై సమీక్షఆసుపత్రుల పరిసరాల పరిశుభ్రత, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణలో వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డాక్టర్ అస్గర్ అలీ సూచించారు. ఈ తనిఖీల్లో డీవీఎల్ఎం నరేంద్రబాబు, పీహెచ్ఎన్ తిరుమలరాణి పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- **గ్రామ పెద్దలే సమాజానికి మార్గదర్శకులు కావాలి**
- **సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్**

దుబ్బాక ప్రతినిధి (మిరుదొడ్డి) , అక్టోబర్ 22, వుదయం: సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన గ్రామ పెద్దల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో గ్రామాల్లో వివిధ వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి మెలిసి జీవించారని, పరస్పర సహకారంతో గ్రామాలు స్వయం సమృద్ధి సాధించాయని గుర్తుచేశారు. అయితే విదేశీ పాలకుల విభజించు పాలించు విధానాల కారణంగా సమాజంలో అంతరాలు ఏర్పడటం బాధాకరమన్నారు. కులాల మధ్య భేదభావాలను తొలగించి, సమానత్వ భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ప్రజలకు సరైన మార్గదర్శకత్వం చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమసమాజ నిర్మాణం సాకారమయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తూ సామాజిక ఐక్యతను బలోపేతం చేయడంలో గ్రామ పెద్దలు కీలక పాత్ర పోషించాలని కోరారు. సంత్ రవిదాస్, జ్యోతిబా ఫూలే, నారాయణ గురు వంటి మహనీయులు సమాజ అభివృద్ధి, సామాజిక సంస్కరణల కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. గ్రామాల్లో ఐక్యత, పరస్పర గౌరవం, సామాజిక సమరసత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మిరుదొడ్డి, దుబ్బాక, తోగుట, సిద్దిపేట మండలాల నుంచి హాజరైన గ్రామ పెద్దలను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ బాలరాజు, సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అరవింద్ కుమార్, మెదక్ విభాగ్ కో-కన్వీనర్ మాలే రమేష్, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మనోహర్, కార్యదర్శి సంతోష్, మిరుదొడ్డి మండల కన్వీనర్ మంగోలి యాదగిరి, దుబ్బాక మండల కన్వీనర్ చంద్రకాంత్, శ్రీధర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మెరుపు తనిఖీ!

వైద్య సేవల్లో అలసత్వం సహించేది లేదు!

ఆరోగ్య కార్యక్రమాల అమలుపై కొరడా.. సిబ్బంది పనితీరుపై సమీక్ష

మల్దకల్ అక్టోబర్ 22 (వుదయం బ్యూరో)



ప్రజలకు అందించే ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావుండకూడదని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అస్గర్ అలీ స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సంధ్యా కిరణ్మయి ఆదేశాల మేరకు మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన.. వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. టీకాల నిర్వహణలో లోపాలకు తావివ్వొద్దు గర్భిణులు, చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించడంలో నిర్లక్ష్యం చేయరాదని డాక్టర్ అస్గర్ అలీ సూచించారు. వ్యాక్సినేషన్ సెషన్లు, టీకాల నమోదు, యూ-విన్ పోర్టల్‌లో వివరాల నమోదును తనిఖీ చేశారు. వ్యాక్సిన్ల నిల్వలు, గడువు తేదీలు, కోల్డ్ చైన్ నిర్వహణను పరిశీలించి, నిర్దేశిత ఉష్ణోగ్రతల్లో టీకాలను భద్రపరచాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో టీకాలు అందేలా పర్యవేక్షణ పెంచాలని స్పష్టం చేశారు. మాతా, శిశు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు గర్భిణుల నమోదు, ప్రసవ పూర్వ పరీక్షలు, హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, ప్రసవానంతర సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కుటుంబ నియంత్రణపై అర్హులైన దంపతులకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన వైద్య సలహాలు అందించాలని తెలిపారు. మాతా, శిశు ఆరోగ్య సేవలు అర్హులందరికీ అందేలా సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. వ్యాధుల గుర్తింపులో జాప్యం చేయొద్దు క్షయ, కుష్ఠు వ్యాధుల అనుమానితులను గుర్తించి, అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్సలో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. జాతీయ అసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్లు పైబడిన అర్హులందరికీ మధుమేహం, రక్తపోటు తదితర వ్యాధుల పరీక్షలు నిర్వహించాలని, వ్యాధులు గుర్తించిన వారికి నిరంతర వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పరిశుభ్రత నుంచి సిబ్బంది హాజరు వరకు తనిఖీ పీహెచ్‌సీ పరిసరాల పరిశుభ్రత, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ వైద్యం అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని డాక్టర్ అస్గర్ అలీ ఆదేశించారు. ఈ తనిఖీలో డీవీఎల్ఎం నరేంద్రబాబు, పీహెచ్ఎన్ తిర్మలరాణి పాల్గొన్నారు.

కొమరం భీమ్, పండుగ సాయన్న స్ఫూర్తితో ఉమామహేశ్వరం ప్రాజెక్టు పనులు చేపట్టాలి

టీజేఏసీ ఆధ్వర్యంలో జయంతి సందర్భంగా నివాళులు

అచ్చంపేట, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): ఆదివాసీ, గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, బహుజన పోరుబిడ్డ పండుగ సాయన్న జయంతి సందర్భంగా గురువారం అచ్చంపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.

అంబేద్కర్ డివిజన్ యువజన సంఘం అధ్యక్షులు పాతకుల శ్రీశైలం మాట్లాడుతూ "జల్, జంగల్, జమీన్" నినాదంతో ఆదివాసీ, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమరం భీమ్ అని కొనియాడారు. పాలమూరు బిడ్డ, బహుజన పోరాట యోధుడు పండుగ సాయన్న ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

నల్లమల ప్రాంత అభివృద్ధితో పాటు అచ్చంపేట, లింగాల, బల్మూరు, అమ్రాబాద్ మండలాలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ఉమామహేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు ప్రజలకు తాగునీటి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్క బాలకృష్ణయ్య, భారత రాజ్యాంగ సమితి అధ్యక్షుడు విజయమోహన్, బీసీ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, టీజేఏసీ నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

సహజ ప్రసవాల పెంపు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల అక్టోబర్ 22 (వుదయం బ్యూరో)ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ఔట్‌పేషెంట్లకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచడంతోపాటు సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణుల ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు వంద శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించాలని, రక్త, మూత్ర పరీక్షలతో పాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను వేగంగా పూర్తి చేసి రోగులకు సకాలంలో వ్యాధి నిర్ధారణ చేయాలని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కుక్కకాటు, పాముకాటు బాధితులకు తక్షణ చికిత్స అందించేందుకు అవసరమైన మందులు, వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతను నిరంతరం పాటిస్తూ రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని తెలిపారు. గర్భిణుల కోసం ఏర్పాటు చేస్తున్న యోగా కేంద్ర భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో డాక్టర్ స్వరూప రాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధి గుర్తింపు సర్వేపై ఆకస్మిక తనిఖీలు!

ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి -- డా. జి. రాజు

అయిజ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో కుష్ఠువ్యాధి నిర్మూలనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఇంటింటి గుర్తింపు సర్వేను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా లెప్రసీ ప్రోగ్రాం అధికారి డా. జి. రాజు గురువారం వడ్డేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శాంతినగర్, అయిజ పీహెచ్‌సీ పరిధిలోని పర్దిపురం గ్రామాల్లో ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్న తీరును, ప్రజలకు కల్పిస్తున్న అవగాహనను పరిశీలించారు. కుష్ఠువ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించడంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రారంభ దశలోనే గుర్తిస్తే వ్యాధి నియంత్రణ సులభం

కుష్ఠువ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా వ్యాధి వల్ల కలిగే వైకల్యాలను నివారించడంతోపాటు వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చని డా. జి. రాజు తెలిపారు. వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

నవంబర్ 4 వరకు ఇంటింటి సర్వే

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సంధ్యా కిరణ్మయి ఆదేశాల మేరకు అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు జిల్లావ్యాప్తంగా కుష్ఠువ్యాధి గుర్తింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటిలో రెండేళ్లకు పైబడిన వారందరినీ క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని అధికారులు సూచించారు.

కుష్ఠువ్యాధి నిర్మూలన లక్ష్య సాధనకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సర్వేకు సహకరించాలని ఆరోగ్యశాఖ అధికారులు కోరారు. ఈ తనిఖీల్లో అయిజా పీహెచ్‌సీ లెప్రసీ నోడల్ పర్సన్ నర్సింహులు పాల్గొన్నారు.

భారీగా తరలిరావాలి

ఈ నెల 24న గద్వాలలో సంకల్ప యాత్ర.. ఉదయం 11 గంటలకు ప్రారంభం

గద్వాల అక్టోబర్ 22 (వుదయం బ్యూరో)వాల్మీకి సమాజానికి ఎస్టీ హోదా సాధించడమే లక్ష్యంగా చేపట్టనున్న సంకల్ప యాత్రకు బోయ, వాల్మీకి బంధువులు భారీ సంఖ్యలో తరలిరావాలని వాల్మీకి ఉద్యోగ, సేవా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ నెల 24వ తేదీన గద్వాలలోని వాల్మీకి భవన్ సమీపంలో ఉదయం 11 గంటలకు సంకల్ప యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో గట్టు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వాల్మీకి నాయకులతో ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు మేడికొండ ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామి, కోశాధికారి తిమ్మప్ప, గట్టు మండల వాల్మీకి సేవా సంఘం అధ్యక్షుడు ఎస్. రామునాయుడు, వాల్మీకి చైతన్య సంఘం మండల అధ్యక్షుడు యల్లందొడ్డి మోహన్ సమావేశమయ్యారు. గ్రామాల వారీగా ప్రజలను సమీకరించి యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

పెండింగ్‌లో ఉన్న ఎస్టీ హోదా అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలి

ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్టీ హోదా సాధన అంశాన్ని తిరిగి ముందుకు తీసుకెళ్లేందుకు సమాజమంతా ఐక్యంగా ఉద్యమించాలని నాయకులు పేర్కొన్నారు. గతంలో చెల్లప్ప కమిషన్ ఏర్పాటు, అసెంబ్లీ ఆమోదం అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన కొన్ని అనివార్య కారణాలతో తిరిగి వచ్చినట్లు వివరించారు. ఈ అంశంపై ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించి, ఎస్టీ హోదా సాధనకు కృషి చేయాలనే ఉద్దేశంతో సంకల్ప యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ యాత్రకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా ముఖ్య నాయకులు హాజరుకానున్నారని వెల్లడించారు. బోయ, వాల్మీకి బంధువులు కుల ఐక్యతను చాటుతూ పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో తుమ్మలచెర్వు సర్పంచ్ రాజు, ఆలూరు ఉపసర్పంచ్ నర్సింహులు, రాయపురం సర్పంచ్ తిమ్మప్ప, సల్కాపురం సర్పంచ్ తిమ్మప్ప, యల్లందొడ్డి సర్పంచ్ నర్సింహులు, గంగిమాన్ దొడ్డి సర్పంచ్ కావలి నర్సింహులు, ఎల్లస్వామి, ఆంజనేయులు, బలిగేరా శివారెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఎస్. కృష్ణ, రంగస్వామి, వాల్మీకి చైతన్య సంఘం మండల అధ్యక్షుడు మోహన్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన వాల్మీకి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఐజలో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

పండుగ సాయన్న ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం: కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి

అయిజ అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)తెలంగాణ చరిత్రలో పండుగ సాయన్నకు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మున్సిపల్ కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి అన్నారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని ఐజ పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి పండుగ సాయన్నకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్షావలి ఆచారి మాట్లాడుతూ.. నిజాం పాలన కాలంలో ప్రజలు ఎదుర్కొన్న సామాజిక, ఆర్థిక అసమానతల నేపథ్యంలో పండుగ సాయన్న పేరు ప్రజల్లో ప్రాచుర్యం పొందిందన్నారు. పేదలు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తిగా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించే తత్వం, ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శమని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడంతో పాటు, వారు చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సామాజిక ఐక్యత, చైతన్యాన్ని పెంపొందించడంలో ఇటువంటి జయంతి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చిన్నికృష్ణ, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మాల మల్లికార్జున్, మాజీ కౌన్సిలర్లు ఆంజనేయులు, బోయ లక్ష్మన్న, 1వ వార్డు ఇన్‌చార్జి తెలుగు తాయప్ప, ముదిరాజ్ సంఘం నాయకులు జలగరి అశోక్, పావనంవల్లి రాముడు, మీసాల ఈరన్న, పెద్ద కృష్ణ, నల్లన్న, కృష్ణ, భగవంత్, బీచుపల్లి, రామకృష్ణ, భీమన్న, వెంకటన్న, చంద్ర, లక్ష్మన్న, గోపాల్, నంద్యాల శ్రీను, ఆరేపల్లి రాముడు, జమ్మన్న, రవి, నాగేంద్ర, నరసింహ, నరేష్, శ్రీనుతో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

పాలమూరు నుంచి డిండికి నీటి తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

కల్వకుర్తి, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): పాలమూరు ప్రాజెక్టు నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు.కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలమూరు ప్రాంత రైతుల సాగునీటి ప్రయోజనాలను కాపాడాలని, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని కోరారు. చారగొండ మండల గోకారం రిజర్వాయర్ నిర్మాణంతో ఎర్రవెల్లి, ఎర్రవెల్లి తండా, జేపల్లి గ్రామ పంచాయతీలు ముంపునకు గురవుతాయని, "ముంపు మాకు – నీళ్లు నల్గొండకా?" అంటూ ప్రజలు తిరగబడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం నియంత పాలనకు నిదర్శనమని మండిపడ్డారు.పాలమూరు ప్రాజెక్టు నీళ్లను తరలిస్తే కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నీళ్లను పాలమూరు జిల్లాకే వినియోగించేలా చూడాలన్నారు.

ఈ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని, నీటి తరలింపు నిర్ణయాన్ని కొనసాగిస్తే అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి ఐక్య పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

మున్సిపాలిటీకి రూ.40 కోట్లు మంజూరు - ప్రజాప్రతినిధుల హర్షం

నాగర్ కర్నూల్, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎంపీ డాక్టర్. మల్లు రవి హర్షం వ్యక్తం చేశారు.పట్టణ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేని ప్రాంతాల్లో డ్రైనేజీ పనులకు రూ. 20 కోట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి మరో రూ. 20 కోట్లు కేటాయించడంపై సంతోషం వ్యక్తం చేశారు.

ఈ నిధుల కేటాయింపునకు సంబంధించి మున్సిపల్ పరిపాలన శాఖ ప్రొజ్ఞా://+.ా.ా.ీ.శీ.953, తేదీ 22-10-2026 న ఉత్తర్వులు జారీ చేసిందని, పనుల పరిధిని "మౌలిక సదుపాయాల పనులు"గా సవరించిందని తెలిపారు.ఈ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి అవకాశం కలుగుతుందని, పట్టణ అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

గద్వాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం

విద్యార్థులు సామాజిక అసమానతలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి: ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషా

గద్వాల అక్టోబర్ 22 (వుదయం కరస్పాండెంట్)

ఆదివాసీల హక్కుల పరిరక్షణ, అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ జయంతి వేడుకలను గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) అనే నినాదంతో గిరిజనుల హక్కుల కోసం, నిజాం పాలనలోని అణచివేతకు వ్యతిరేకంగా కొమరం భీమ్ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గిరిజనుల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు.విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సమాజంలో నెలకొన్న అసమానతలను ప్రశ్నించే తత్వాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చంద్రమోహన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి. సురేందర్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ. రాధిక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు కే. భాస్కర్, సీహెచ్. శ్రీనివాస్, డాక్టర్ కే. సత్యన్న, ఎంహెచ్. నాగభూషణం, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కొమరం భీమ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా డీహెచ్పీఎస్ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నాగర్ కర్నూల్, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ్ చారి భవన్ లో దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్పీఎస్) 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. బాల నరసింహ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. అణచివేత, వివక్షతకు గురవుతున్న దళితుల అభ్యున్నతి లక్ష్యంగా 2006 అక్టోబర్ 22న విశాఖపట్నంలో డీహెచ్పీఎస్ ఆవిర్భవించిందని, గత 20 ఏళ్లుగా సమానత్వం, సామాజిక న్యాయం, కుల నిర్మూలన కోసం పోరాటం చేస్తోందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటులో డీహెచ్పీఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.స్వరాష్ట్రంలో సబ్ ప్లాన్ చట్టాన్ని పాలకులు విస్మరిస్తున్నారని, చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షల సాయాన్ని మూడేళ్లయినా అమలు చేయకపోవడం దళితులను వెానం చేయడమేనని విమర్శించారు. వెంటనే సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేసి, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, ఇండస్ట్రియల్ పథకంలో రాయితీలు విడుదల చేయాలని, ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీవతి అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకేశ్వరం శ్రీనివాసులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొత్త రామస్వామి, అవుట వెంకటస్వామి, శివశంకర్, హుస్సేన్, శేఖర్, ఆంజనేయులు, నత్యనారాయణ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీలకు హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్ కల్పించాలి

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): సివిల్ సప్లై హమాలీలకు హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా సివిల్ సప్లై హమాలీ యూనియన్ విస్తృత సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పీస్ వర్క్ కింద పనిచేస్తూ రాష్ట్ర ప్రజలకు బియ్యం సరఫరాలో హమాలీలు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. అయినా వారికి ఉద్యోగ భద్రత లేదని, హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్ లేకపోవడంతో అనారోగ్య సమయంలో అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారన్నారు.వెంటనే హమాలీలకు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గోదాముల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25, 26 తేదీల్లో మల్టిపుల్ డే ధర్నా, డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో చలో పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వీటిలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, జిల్లా నాయకులు సాయిలు, చంద్రయ్య, జంగయ్య, సుధాకర్, మురళి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కానిస్టేబుళ్లను కారుతో ఢీకొట్టిన వ్యక్తి అరెస్ట్

నాగర్ కర్నూల్, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుళ్లను కారుతో ఢీకొట్టి గాయపరిచి, పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.

బుధవారం ఉదయం నీరటి శరత్ అనే వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగించి కానిస్టేబుళ్లపై కారుతో దాడి చేశాడు. ఈ ఘటనలో కానిస్టేబుళ్లు గాయపడ్డారు, పోలీస్ వాహనం ధ్వంసమైంది. నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై జి. వెంకట్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు నిరంతరాయంగా న్యాయమైన త్రీ ఫేజ్ కరెంట్ ను ఇవ్వాలీ

చేర్యాల: అక్టోబర్ 22(వుదయం)
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం లో కరెంట్ కోతలతో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటేనే ఇరవై వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్న కరెంట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు చేర్యాల సిపియం కార్యాలయం నుండి ఏడిఈ కార్యాలయం వరకు రైతుల తో కూడిన బారి బైక్ ర్యాలీనీ నిర్వహించారు
అనంతరం చేర్యాల సబ్ స్టేషన్ దగ్గర ధర్నాను చేపట్టారు అనంతరం ఏడిఈ వెంకట్ గౌడ్ కు రైతులకు సంబంధించిన తగిన డిమాండ్లతో వినతి పత్రన్నీ ఆయన అందజేశారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపియం సిద్ధిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కమిటి సభ్యులు ఈ ధర్నా కార్యక్రమంలో వివిధ మండలాల మండల కమిటి సభ్యులు శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు వలువురు సానుభూతిపరులు పాల్గొన్నారు

చిన్నంబాయి మండల కేంద్రంలో ఘనంగా ఎస్.ఆర్.శంకరన్ సార్ జయంతి,

స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిన్నంబావి మండలం 22 వుయం రిపోర్టర్
చిన్నంబావి మండల కేంద్రంలో ఎస్.ఆర్. శంకరన్ సార్ జయంతి మరియు స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా స్వేరోస్ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం స్వేరో గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత స్వేరోస్ టెన్ కమాండ్మెంట్స్ (పది ఆజ్ఞలు) చదివి, వాటి ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరిస్తూ విద్య, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఆర్. శంకరన్ సార్ సేవలను స్మరించుకుంటూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా వికాసానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్య

ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు కేతపాగ మధు, పాలమూరు యూనివర్సిటీ స్వేరోస్ అధ్యక్షుడు చక్కెర పవన్ కుమార్, చిన్నంబాయి మండల మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్, సంకటి మద్దిలేటి, ఉపసర్పంచ్ బిచ్చన్న, దేగ శేఖర్, ఆటో కురుమయ్య, స్వేరోస్ సభ్యులు కే. కిరణ్, పి. సాయి కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు. స్వేరోస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, యువత విద్యావంతులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

పక్కాగా భూ రీ సర్వే నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

మనోహరాబాద్/మెదక్ అక్టోబర్ 22:(వుదయం ప్రతినిధి.) భూ రీ సర్వే ప్రక్రియను అత్యంత పక్కాగా పూర్తి చేసి, రైతుల మధ్య ఉన్న భూ తగాదాలను శాశ్వతంగా పరిష్కరించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. గురువారం మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. మండల పరిధిలో ఇప్పటివరకు సుమారు 1200 ఎకరాల్లో భూ సర్వే విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉన్న అధికారులందరూ ఖచ్చితమైన వివరాలతో, సమగ్రమైన డేటాతో సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో భావయ్య, ల్యాండ్ సర్వే ఏడీ కిషన్, తహశీల్దార్ ఆంజనేయులు, అధికారులు నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కు స్వాగతం పలికిన పేట జిల్లా కలెక్టర్

నారాయణపేట అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి)
కొడంగల్ పర్యటన సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. గురువారం కొడంగల్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి కి హెలిపాడ్ దగ్గర జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

కోల్లపల్లి గ్రామంలో విషాదం

వంటల విషయంలో వివాదం, మనస్థాపంతో వృద్ధురాలు ఆత్మహత్య.



పెద్ద శంకరంపేట్ అక్టోబర్ 22: (వుదయం)మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం కోల్లపల్లి గ్రామానికి చెందిన పులబోయిన శంకరమ్మ (72) అనే వృద్ధురాలు మనస్థాపంతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం రాత్రి సమయంలో శంకరమ్మ తన కోడలు సావిత్రితో వంటల విషయంలో మాట మాట అనుకున్నారు. ఈ చిన్న విషయానికి మనస్థాపం చెందిన శంకరమ్మ, అదే రాత్రి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోయారు. గ్రామ సమీపంలోని గొల్లపల్లి చెరువులో దూకి ప్రాణాలు వదిలారు.
గురువారం ఉదయం మృతురాలి కోడలు సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నార్లాపూర్‌లో అభివృద్ధి పనులు శరవేగం

వుదయం ప్రతినిధి నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయని గ్రామ సర్పంచ్ బత్తుల స్వప్న తెలిపారు.
మంజూరైన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు చకచకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేలా కృషి చేస్తామని ఆమె వెల్లడించారు.

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తోంది: శెట్టి సుధాకర్ పటేల్

కోహెడలో ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి

కోహెడ అక్టోబర్ 22 వుదయం ప్రతినిధి : కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి పండుగ సాయన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పటేల్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి, పేద ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు వండుగ సాయన్న ముదిరాజ్ అని కొనియాడారు. మహిళల ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు చేసిన ధైర్యశాలి, బహుజన బిడ్డగా, తెలంగాణ రాబిన్‌హుడ్‌గా ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తొలిసారిగా పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించలేదని, ఆయన జీవిత చరిత్రను కూడా వక్రీకరించారని విమర్శించారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తోందనడానికి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడమే నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేసిన ముదిరాజ్ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్, బోయిని నిర్మల జయరాజ్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందు ధర్మయ్య వైస్ చైర్మన్, తిరుపతి రెడ్డి డైరెక్టర్లు, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన వరి పంట.. రైతు ఆవేదన

వుదయం ప్రతినిధి నిజాంపేటమండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరాసేనారెడ్డి సాగు చేసిన వరి పంటలో ఎనిమిది ఎకరాల పంట ఎండిపోవడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకున్న 18 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, వర్షాలు సకాలంలో కురవకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో పాటు విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఎనిమిది ఎకరాల పంట ఎండిపోయిందని తెలిపారు.
వాతావరణ పరిస్థితులు అనుకూలించక, విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇప్పటికే సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులకు పంటలు ఎండిపోవడం ఆర్థిక భారంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను గుర్తించి, వారికి తగిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అమరాసేనారెడ్డి కోరారు.

పండగ సాయన్న జయంతి వేడుకలు ఘనం..

ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందడుగు వేయాలి.

టేక్మాల్, అక్టోబర్ 22: (వుదయం ప్రతినిధి.)ముదిరాజ్ సమాజం రాజకీయంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి ప్రతి ఒక్కరూ సంఘటితంగా పనిచేయాలని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కంది మాణెయ్య పిలుపునిచ్చారు. విప్లవ వీరుడు వండగ సాయన్న జయంతిని పురస్కరించుకుని గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో, ఎల్లంపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.
అట్టహాసంగా బైక్ ర్యాలీ, జెండా ఆవిష్కరణ
జయంతి వేడుకల సందర్భంగా ఎల్లంపల్లి గ్రామం నుండి టేక్మాల్ చౌరస్తా మీదుగా పట్టణ పురవీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు ముదిరాజ్ జెండాలు చేతబూని, డిజే పాటల హోరులో ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ ర్యాలీని హోరెత్తించారు. అనంతరం ఎల్లంపల్లిలో సంఘం జెండాను ఆవిష్కరించారు.
మండల ముదిరాజ్ మహాసభ నాయకుల పిలుపునిచ్చారు.
ర్యాలీ అనంతరం నిర్వహించిన మండల ముదిరాజ్ మహాసభలో ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులను ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడారు. ముదిరాజులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ, మన సమాజం రాజకీయంగా ఎదగడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలి. ఎన్నికల సమయంలో పార్టీలకు అతీతంగా ఐక్యత చాటి, మన ముదిరాజ్ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలి. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న ముదిరాజ్ సమాజం నేటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడే ఉంది. రిజర్వేషన్ ఫలాలు పూర్తిస్థాయిలో అందాలంటే ముదిరాజులను వెంటనే బీసీ-డి గ్రూప్ నుండి బీసీ-ఎ గ్రూప్‌లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హక్కుల సాధనకు పోరాటం: తక్కువ జనాభా ఉన్న వర్గాలు అధికారాన్ని చెలాయిస్తుంటే, అధిక జనాభా ఉన్న ముదిరాజులు వెనుకబడిపోతున్నామని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మన హక్కుల సాధన కోసం, భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం విభేదాలు పక్కనబెట్టి ఐక్యంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం యువతకు భరోసా

- **బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్**
- **విజేతలకు బహుమతుల ప్రదానం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం**
- **క్రీడాకారులను ప్రోత్సహించిన బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్**

చిన్నంబావి మండలం 22 వుదయం రిపోర్టర్
బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు అందజేసిన ట్రస్ట్ బోర్డు సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక కథనం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రీడల కిలో నాలుగు టీములు పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు ట్రస్ట్ తరఫున మొదటి బహుమతి 5000 రూపాయలు, తిరుమలేష్, కామిరెడ్డి శేఖర్, టి నాని, తక్కశిల వినోద్, ఎస్ మహేష్, వీరికి మొదటి బహుమతి, మరియు రెండవ బహుమతి 4000 రూపాయలు, కామిరెడ్డి నాయుడు, కామిరెడ్డి ఉమేష్, డి శివ గౌడ్, టి చిన్న రాయుడు, శివ, వీరికి రెండవ బహుమతి బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ బోర్డు సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం నేటి ఆధునిక జీవనశైలిలో క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి. క్రమ శిక్షణ, సమయపాలన, పట్టుదల, ఏకాగ్రత, ఓటమిని స్వీకరించే మనస్తత్వం, విజయాన్ని సాధించాలనే తపన వంటి విలువలను క్రీడలు అలవర్చుతాయి. ఈ నేపథ్యంలో బ్యాడ్మింటన్ వంటి క్రీడలు యువతలో చురుకుదనాన్ని పెంపొందించడంతోపాటు, శారీరక ఆరోగ్యాన్ని

మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బ్యాడ్మింటన్ ఆటలో వేగం, ఏకాగ్రత, చాకచక్యం, సమయస్ఫూర్తి ఎంతో అవసరం. ప్రత్యర్థి ఆటతీరును అంచనా వేస్తూ, ప్రతి పాయింట్ కోసం పట్టుదలతో పోరాడటం క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభించడంతోపాటు, భవిష్యత్తులో ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన అనుభవం లభిస్తుంది. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడమే ట్రస్ట్ లక్ష్యం క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహాన్ని నింపవచ్చు. బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించడం క్రీడాకారులను ప్రోత్సహించే ప్రయత్నంగా నిలిచింది. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి, రెండవ బహుమతులను అందజేయడం ద్వారా వారి ప్రతిభకు గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు సభ్యుడు జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, పోటీల్లో పాల్గొనడం, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, నిరంతరం సాధన చేయడం ప్రతి క్రీడాకారుడికి ముఖ్యమనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.
యువత క్రీడల్లో రాణించాలి క్రీడలు కేవలం వినోదానికే పరిమితం కాకుండా యువత భవిష్యత్తుకు బాటలు వేసే సాధనాలుగా నిలుస్తాయి. సరైన ప్రోత్సాహం, నిరంతర సాధన, తగిన అవకాశాలు లభిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది. యువత చదువుతోపాటు క్రీడలపైనా దృష్టి సారించి తమలోని నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహణతోపాటు విజేతలకు బహుమతులు అందించిన బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమం క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపే విధంగా సాగింది. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం ద్వారా యువతలో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతోపాటు, క్రీడా రంగంలో ప్రతిభను చాటుకునేందుకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి. ఈ దిశగా బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో పేద కుటుంబాల మహిళల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు, బ్యాండు మేళా, రక్తదాన శిబిరాలు, బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు అనాథ విద్యార్థులకు, వృద్ధ మహిళలకు, వారికి అవసరమయ్యే సామాగ్రిని విద్యార్థులకు ప్లేట్స్, క్రీడ సామాగ్రి, మొదలగు బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది అని బెక్కెం నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బెక్కెం వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

బొమ్మనపల్లిలో దుర్గామాత వేలం పాటలో చరిత్ర - ముక్కుపుడక రూ.8,61,000 లకు కైవసం

అచ్చంపేట, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన శ్రీ దుర్గామాత వేలం పాట అంగరంగ వైభవంగా ముగిసింది. ప్రతి ఏటా లాగే ఈ ఏడాది కూడా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆభరణాలు, విగ్రహాలను దక్కించుకునేందుకు పోటీపడ్డారు. ఈసారి వేలంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది అమ్మవారి రెండు తులాల బంగారు ముక్కుపుడక. ఉప్పునుంతల మండలం లతిపూర్ గ్రామానికి చెందిన, ప్రస్తుతం డిండి కట్టమైసమ్మ ఆలయ చైర్మన్ గా ఉన్న ఎడ్ల నరేష్ యాదవ్ ఏకంగా రూ. 8,61,000 చెల్లించి ముక్కుపుడకను దక్కించుకున్నారు. ఇది బొమ్మనపల్లి వేలం పాట చరిత్రలోనే అత్యధిక ధరగా రికార్డు సృష్టించిందని ఆలయ కమిటీ తెలిపింది.నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన 10 దుర్గా అవతారాల విగ్రహాలను కూడా భక్తులు అధిక ధరలకు దక్కించుకున్నారు. బాల త్రిపుర సుందరి దేవి విగ్రహాన్ని గంట మల్లయ్య రూ.36 వేలకు, గాయత్రీ దేవిని వడ్లకొండ సంజయ్ రూ.37 వేలకు, అన్నపూర్ణా దేవిని కడారి రామకృష్ణ రూ.44 వేలకు దక్కించుకున్నారు. మహా చండి, లలితా త్రిపుర సుందరి విగ్రహాలు రూ.40 వేల చొప్పున, సరస్వతీ దేవి రూ.42 వేలకు విక్రయమయ్యాయి.మహాలక్ష్మీ దేవి విగ్రహాన్ని డిండికి చెందిన నూకం ప్రసాద్ రూ.75 వేలకు, ప్రధాన దుర్గా దేవి విగ్రహాన్ని కసకటి వెంకటయ్య రూ.91 వేలకు, మహిషాసుర మర్దిని దేవిని ఉడుత విష్ణు రూ.67 వేలకు, రాజరాజేశ్వరి దేవిని అయినోలు వాసి మల్లికార్జున్ రెడ్డి రూ.85 వేలకు దక్కించుకున్నారు.వెండి విగ్రహాల విభాగంలో 15 తులాల అమ్మవారి విగ్రహాన్ని కసకటి రాజేందర్ రూ.1,20,000 లకు, 5 తులాల విగ్రహాన్ని జమాల్ ఫూర్ కు చెందిన ఫుల్ సేన్ రూ.61 వేలకు, 4 తులాల విగ్రహాన్ని బిక్కుమాండ్ల రంగయ్య రూ.71 వేలకు దక్కించుకున్నారు. అమ్మవారి విగ్రహాలను ఇంటికి తీసుకెళ్తే శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం.

వుదయం

బీసీలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

- నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి
- సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాదిల సతీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్

ఖమ్మం వుదయం బ్యూరో, అక్టోబర్ 22:

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గవర్నర్ కోటాలో డాక్టర్ లోకేష్ యాదవ్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమంద ల జగదీష్ పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనూ , ఎన్ఎస్ యుఐ విద్యార్థి సంఘం నాయకుడు నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి గా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడిన లోకేష్ యాదవ్, నాయి బ్రాహ్మణ బిడ్డ జంపాల రాజేష్ లకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోతే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, రాజ్యసభ, మంత్రి పదవి కూడా ఒక్క బీసీకి కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభా శాతం ఎక్కువగా ఉన్నా చట్టస భల్లో వారి ప్రాతినిధ్యం కరువైందని పేర్కొన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీలకు న్యాయం చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా బీసీల ఉద్యమానికి శ్రీకారం చుడతామని పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరే షన్ ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వీరబాబు, పగడాల హనుమంతరావు, రాగం కోటి, నాగరాజు, వినయ్, వంశి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల ముగింపు

రూ.32 వేలకు అమ్మవారి డబ్బుల దండను దక్కించుకున్న హనుమాన్ యూత్ సభ్యులు

వేములపల్లి, అక్టోబర్ 22 (వుదయం)

వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరణ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధ లతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అమ్మవారికి అలంకరిం చిన చీరలు, కలశాలు, డబ్బుల దండ వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేలంపాటకు గ్రామ ప్రజలు, భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో అమ్మవారి మండపం సందడిగా మారింది.నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేలంపాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొని అమ్మవారికి అలంకరించిన చీరలు, కలశాలు, డబ్బుల దండలను దక్కించుకున్నారు.ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అమ్మవారి డబ్బుల దండ వేలంపాటలో హనుమాన్ యూత్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని రూ.32 వేల ధరకు దక్కించుకున్నారు.అమ్మవారి చీరలు, కలశాల వేలంపాటలో పాల్గొని వాటిని దక్కిం చుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సబ్బు సతీష్‌రెడ్డి, కుంభం రమేష్, సతీష్ చారి, జంగిలి శ్రీను, కుంభంనాగరాజు, మల్లెబో యిన కిషోర్, గంటా గౌతం, సబ్బు లింగారెడ్డి, ముత్యాల నరేందర్, పెరపాక గోపి, సింగం ప్రియాంక, కంకణాల జాన్ రెడ్డితో పాటు డబ్బుల దండను దక్కించుకున్న హనుమాన్ యూత్ సభ్యులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో నవరాత్రి ఉత్సవాలు విజ యవంతంగా ముగిశాయి. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావ రణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, భక్తులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు మండలం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా

సత్తుపల్లి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

సత్తుపల్లి పట్టణం –ద్వారకాపూరి కాలనీ – ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో... వేంసూరు మండలం కు చెందిన మొత్తం 25 మంది లబ్ధిదారులకు సుమారు 25,02,900 రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించటం జరిగింది... మరియు వేంసూరు మండలం కు చెందిన మొత్తం 37 మంది లబ్ధిదారులకు 16,09,200 రూపాయలు విలువ గల సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందించటం జరిగింది... రెండు కలిపి మొత్తం 62 చెక్కులు గాను 41,12,100 రూపాయలు విలువ గల చెక్కులు లబ్ధిదారులకు అందించిన .సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే రాగమయి ఈ సందర్భంగా లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి వివరించిన.... ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి బట్టి కి, మంత్రి తుమ్మలకి, పొంగులేటికి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసిన.... రాగమయి దయానంద్. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి వేంసూరు మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కాసు చంద్రశేఖర్ రెడ్డి కల్లూరు గూడెం సర్పంచ్ వసంత రామిరెడ్డి చోడవరం తండా సర్పంచ్ పద్మావత్ రాము వేంసూర్ సర్పంచ్ ఫక్రుద్దీన్ డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దానియేలు మృతి పల్లకంటి కుటుంబానికి తీరని లోటు

మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం

మధిర, అక్టోబర్ ,22, వుదయం, ప్రతినిధి:



50 ఏళ్లకే పల్లకంటి దానియేలు మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పేర్కొన్నారు.మధిర మున్సిపా లిటీ 12వ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి తండ్రి పల్లకంటి దానియేలు (50) మృతి చెందారు.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం, మధిర ఎస్సీ కాలనీలోని దానియేలు నివాసా నికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,దానియేలు కుమార్తె, కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి కుటుంబం ఈ ప్రాంతంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దానియేలు మృతదేహానికి నివాళుల ర్పించారు.

లక్ష్మీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మునగాల, అక్టోబర్ 22 (వుదయం):



మునగాల మండలం నేలమర్రి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బచ్చలకూర సైదులు మాతృమూర్తి బచ్చలకూర లక్ష్మీ దశదినకర్మ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ సుందరయ్య,గ్రామ ఉపసర్పంచ్ రమాదేవి లచ్చిరెడ్డి,నేలమర్రి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, తాడువాయి సొసైటీ వైస్ చైర్మన్ నలబోలు రవీందర్,గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి నాగేందర్, నర్రా వెంకటరెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన నిలిచి పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- కలెక్టరేట్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు

ఖమ్మం,వు దయం బ్యూరోఅక్టోబర్ - 22

పేద ప్రజల పక్షాన నిలిచి, అణగారిన వర్గాల కోసం పోరాడిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లాకలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ ప్రజలను దోపిడీ చేస్తున్న భూస్వాములకు, దొరలకు వ్యతిరే కంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. పండుగ సాయన్న కేవలం సంపన్నుల నుంచి ఆస్తులను తీసుకొని పేదలకు పంచి పెట్టడానికే పరిమితం కాకుండా, ఆనాటి పాలనలోని అధికార వ్యవస్థను ప్రశ్నించి, అధికారులను ఎదిరించా రని తెలిపారు. తనదైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాజంలో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రయత్నించారని వివరించారు. ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడిన మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, అధికారులు, కుల సంఘ నాయకులు ములకలపల్లి సంగమేశ్వర రావు, పిట్టల వెంకట నరసయ్య, రావుల హనుమంత రావు, అనంత రాములు, బైరు హరినాధ బాబు, లింగబోయిన లక్ష్మణ్, పిట్టల నాగేశ్వర రావు ముదిరాజ్, గోల్కొండ అంజయ్య, కొప్పెర జానకి రామయ్య, పొన్నెబొయిన స్వామి, సుంకర శ్రీనివాసరావు, నార్ల శేషయ్య, మామిడి వెంకటేశ్వర్లు, మేడారం వెంకటే శ్వర్లు, కొప్పెర ఉపేందర్, పొడగంటి రాంబాబు, మేకల సుగుణరావు, భద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వీరుడు కొమరం భీమ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

మధిర, అక్టోబర్,22, వుదయం, ప్రతినిధి:

మధిరలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గిరిజన వీరుడు కొమరం భీమ్ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పల్లపోతు ప్రసాదరావు, లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ, కొమరం భీమ్ తన జీవితాన్ని గిరిజనుల హక్కుల సాధన కోసం అంకితం చేసిన గొప్ప పోరాట యోధుడని పేర్కొన్నారు.జల్, జంగల్, జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.అన్యాయానికి ఎదురొడ్డి నిలిచి, తన జాతి ఆత్మగౌరవం కోసం పోరాడిన కొమరం భీమ్ త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకో వాలని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి,ఐక్య తకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుక లను నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ,కొమరం భీమ్ సేవలను కొనియా డారు.పల్లపోతుల ప్రసాద్ శీలం శ్రీనివాసరెడ్డి చల్లా సత్యనారాయణ ఇన్ స్టైల్ రాము గండూరి రాంబాబు గొల్లపల్లి శ్రీనివాస చారి వేమిరెడ్డి పిచ్చిరెడ్డి (ఫైర్) శాఖమూడి బ్రహ్మయ్య దాచేపల్లి రాము కొత్తూరు నరసిం హారావు సముద్రాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ వేగం పెంచాలి

మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

వేంసూరు మండలంలో ఖమ్మం–వరం గల్–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియ వేగం పెంచాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచించారు.వేంసూరు మండల ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులతో కందుకూరు లోని ఉప సర్పంచ్ గొర్ల ప్రభాకర్ రెడ్డి నివాసంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేం దుకు అర్హులైన పట్టభద్రులను గుర్తించి, మండ లవ్యాప్తంగా కొత్త ఓటరు నమోదులు పెద్ద సంఖ్యలో జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సండ్ర అన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. కొత్త పాత పట్టభద్రుల ఆన్ లైన్ నమోదు తప్పనిసరి అని అవగాహన కలిగిన వాళ్లు వాళ్ల మొబైల్ లో ఆన్లైన్ చేసుకోవచ్చు అని అలాకాకుండా ఎవరికైనా ఆన్లైన్ ఇబ్బందులు ఉంటే బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటైన ఆన్లైన్ కేంద్రాల్లో చేయించే విధంగా చూడాలని ఎప్పటికప్పుడు పర్యంటేజ్ పరిశీలించి ఆన్లైన్ విధానం పైనే దృష్టి చాలించారని అన్నారు.. మండలంలో ఇప్పటివరకు 50 శాతం నమో దయిందని నవంబర్ 6 లోపు పూర్తిస్థాయిలో నమోదు కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు ఇంకా పేర్లు ఉన్నాయి. ఈ కార్యక్ మంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాలా వెంకటరెడ్డి కంటే వెంక టేశ్వరావు మాజీ ఎంపీపీ పగుట్ల వరంకటేశ్వ రావు, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి,దొడ్డ చెన్నకేశవ రెడ్డి, కాటేజమలరావు, పోతురాజు చక్రధర్, గాదే శ్రీనివాస్, పుచ్చకాయల శంకర్ రెడ్డి, గొర్ల సత్యనారాయణ రెడ్డి, కోటమర్తి బాలస్వామి, రావూరి శ్రీనివాసరావు, కిన్నెర రత్నకుమార్, గుండాల వెంకటేశ్వరరావు, బండి ఉపేందర్ రెడ్డి, కుక్క పల్లి సుధాకర్, కుక్క పల్లి కిరణ్, మోరంపూడి శ్రీధర్ బాబు, నున్నా రాంబాబు, గొర్ల శ్రీనివాసరెడ్డి, జుంజునూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రం ప్రారంభం

మధిర, అక్టోబర్, 22, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ఉచిత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు కోసం ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డిగ్రీ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తీసుకురా వాలని సూచించారు.ఈ కేంద్రం ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, నమోదు చేసుకోవడానికి నవంబర్ 6, 2026 చివరి తేదీ అని తెలిపారు. అర్హులైన పట్టభ ద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యన్నం కోటేశ్వరరావు, కోరంపల్లి చంటి, షేక్ జహంగీర్, దోర్నాల నాగమురళి, రమేష్, షేక్ గౌసుద్దీన్, కోటా దేవిడ్, నాగేశ్వరరావు, సజ్జా ప్రసాద్, బాడిస రవి, బాలు నాయక్, మైలవ రపు చక్రి, తిరువేదుల రమేష్, గాలి ప్రసాద్, గద్దల నాని, రంజిత్ సాహు, నకిరేకంటి గోవింద్, లింగంపల్లి అప్పారావు, నాగబో యిన రామారావు, దూదేకుల జానీ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు దశదినకర్మలో పాల్గొన్న : మాజీ ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

వేంసూర్ మండల పరిధిలోని కందుకూరు సర్పంచ్ మందపాటి వెంకట్ రెడ్డి సోదరుడు కుమారుడు సంతోష్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గురువారం దశ దినకర్మ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని సంతోష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివా ళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పాలా వెంకటరెడ్డి కంటే వెంకటేశ్వరావు మాజీ ఎంపీపీ పగుట్ల వరంకటేశ్వరావు, దొడ్డ వెంకట కృష్ణారెడ్డి,దొడ్డ చెన్నకేశవరెడ్డి, కాటే జమలరావు, పోతురాజు చక్రధర్, గాదే శ్రీనివాస్,పుచ్చకాయల శంకర్ రెడ్డి,గొర్ల సత్య నారాయణ రెడ్డి, కోటమర్తి బాలస్వామి, రావూరి శ్రీనివాసరావు, కిన్నెర రత్నకుమార్, గుండాల వెంకటేశ్వరరావు, బండి ఉపేందర్ రెడ్డి, కుక్క పల్లి సుధాకర్, కుక్క పల్లి కిరణ్, మోరంపూడి శ్రీధర్ బాబు, నున్నా రాంబాబు, గొర్ల శ్రీనివాసరెడ్డి, జుంజునూరి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మానవత్వమే మధిర ఈవినింగ్ వాకర్స్ లక్ష్యం

క్యాన్సర్ బాధిత బాలుడి కుటుంబానికి బియ్యం వితరణ

మధిర, అక్టోబర్ 22, వుదయం, ప్రతినిధి:

మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన పూలకొట్టు దానమ్మ మనవడు అభిరామ్ క్యాన్సర్ వ్యాధితో బాధప డుతూ.. వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందు లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మధిర ఈవినింగ్ వాకర్స్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు.బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఈవినింగ్ వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు కోమటిడి శ్రీనివాసరావు, పల్లపోతు నర సింహారావుతో పాటు పల్లపోతు ప్రసాద రావు, కోన నరసింహారావు బియ్యం వితరణ చేసి తమ ఉదారతను చాటుకు న్నారు.ఆపదలో ఉన్న కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి అండ గా నిలవడం ద్వారా సేవా భావానికి నిద రునంగా నిలిచారు. సమాజంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబా లకు తోడ్పాటునందిస్తూ,మానవత్వంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈవినింగ్ వాకర్స్ సభ్యుల సేవలను పలువురు అభినందించారు.

రోస్టర్ లో న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం

మాజీ మంత్రి సుద్దాల దేవయ్య

కోరుట్ల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

రోస్టర్ పాయింట్ల విధానంలో మాలలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు బుధవారం రాత్రి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మాలల కోఆర్డి నేషన్ ఆధ్వర్యంలో రోస్టర్ సవరణ సాధన కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మాజీ మంత్రి సుద్దాల దేవయ్య హాజరై మాట్లాడుతూ రోస్టర్ పాయింట్ల విధానం వల్ల అన్నింటిలో మాలలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోస్టర్ పాయింట్ల విధానాన్ని తెచ్చిన తర్వాత వచ్చిన ఉద్యోగాలలో దాదాపు మాలలకు ఒక్కటి కూడా రాలేదని తెలిపారు మాలలకు న్యాయం జరిగేలా రోస్టర్ పాయింట్లు ను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు వచ్చే నెలలో కోరుట్ల పట్టణంలో మెట్పల్లి పాత తాలూకా స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో మగ్గిడి వెంకట నర్సయ్య ఉయ్యాల నర్సయ్య బలిజ రాజారెడ్డి కాయితి నాగరాజు సురేష్ సుద్దాల గౌతం హనుమాండ్లు బడే లక్ష్మణ్ ఉయ్యాల శోభన్ పంగ రాజేష్ భూపెల్లి నగేష్ సోమిడి మహేందర్ బొల్లం ప్రకాష్ తేలు నరేష్ సిరికొండ రాములు శాతనాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలో సీసీ కెమెరాలు నేరాల నియంత్రణ

జిల్లా డీఎస్పీ శివరాం రెడ్డి, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి

నల్గొండ జిల్లా

వుదయం ప్రతినిధి అక్టోబర్ 22

నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల సూర్య వంశీ కాలనీ–2లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. కాలనీలో భద్రతను పెంపొందించ డంతో పాటు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్ మంలో కాలనీ అధ్యక్షుడు చింతరెడ్డి సత్య నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచ రకుంట్ల గోపాల్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు బందు శ్రీధర్ బాబు

సూర్యాపేట అక్టోబర్ 22, వుదయం ప్రతినిధి

సూర్యాపేటకు చెందిన పెరిక కులబం ధువు యర్రంశెట్టి ఉపేందర్ దంపతులకు పెరిక కుల సంఘం అండగా నిలిచింది. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో వారి కిరాణా దుకాణం పూర్తిగా కాలిపోయి తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారు. పండుగ సమయంలో జరిగిన ఈ ఘటనతో కుటుంబం ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసు కున్న పెరిక కుల సంఘం నాయకులు స్పందించి, బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ రూ.62,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో నష్టపోయిన ఉపేందర్ కుటుంబాన్ని ఆదుకోవడం అభినం దనీయమన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించే అవకాశం ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు బందు శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఉపేందర్ కుటుంబానికి జిల్లా పెరిక కుల సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో కులబంధువులను ఆదుకోవడం సంఘం ప్రధాన బాధ్యత అని, సూర్యాపేట జిల్లా, పట్టణ సంఘాలు సత్వరంగా స్పందించి ఆర్థిక సహాయం అందజేయడం ఐక్యతకు నిదర్శన మని అన్నారు. బాధిత కుటుంబం త్వరగా కోలుకొని వ్యాపారం పునఃప్రారంభించుకోవా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షుడు హసనాబాద రాజేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు రామినేని సత్య నారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దొంగరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిలి వెంకటనారాయణ, జిల్లా కోశాధికారి ఎర్రంశెట్టి సైదయ్య, పట్టణ గౌర వాధ్యక్షుడు బంధు వీరయ్య, జిల్లా ఉపాధ్య క్షులు నెమ్మని నాగేశ్వరరావు, బెక్కం వెంకటే శ్వర్లు, రాందేని ఆదినారాయణ, జిల్లా నాయకులు తొగరు మల్లికార్జున్, ప్రముఖ రియల్టర్ యర్రంశెట్టి ఉపేందర్, నెమ్మని వెంక టేశ్వర్లు, బుస్సా వీరయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతురాజు నరసయ్య, పట్టణ అసో సియేట్ అధ్యక్షుడు ఎర్రంశెట్టి రామలింగయ్య, కోకాపేట భవన నిర్మాణ కమిటీ సభ్యుడు తిపి రిశెట్టి రాజు, ధర్మపురం సర్పంచ్ దొంగరి లింగస్వామి, పట్టణ సలహాదారు అంకతి వెంకన్న, పట్టణ ప్రముఖులు పిన్నెని మల్లికా ర్జున్, పిన్నెని శోభన్ బాబు, కొనకంచి శ్రీనివాస్

విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- కథలపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కోరుట్ల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పని తీరు నేరాల దర్యాప్తు పురోగతి ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ గురువారం కథలపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి స్టేషన్ రికార్డుల నిర్వహణ సిబ్బంది హాజరు వివరాలు బీట్ వ్యవస్థ అమలు రౌడీషీటర్లు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు అనంతరం ఎస్పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు ప్రజలకు భద్రతాభావం కల్పించడంలో విజిబుల్ పోలీసింగ్ కీలక పాత్ర పోషిస్తుందని కావున సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు గంజాయి అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు గ్రామాలు విద్యాసంస్థలు వ్యాపార సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆన్‌లైన్ మోసాలు ఓటీపీ కేవైసీ ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు హెల్మెట్ సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ప్రమాదకర డ్రైవింగ్ మైనర్ల వాహనాల వినియోగం మోడిఫైడ్ సైలెన్సర్ల పై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవి కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత..
- వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ఇప్పటి నుంచే ప్రణాళిక
- యాసంగిలో వరి సాగును ప్రోత్సహించవద్దు

జగిత్యాల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎనిమిది నెలల నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు గురువారం జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దైవ కృపతో జగిత్యాల జిల్లాలో తక్కువ నష్టాలతో 2026 ఖరీఫ్ సీజన్‌ను పూర్తి చేసుకునే పరిస్థితి ఉందని ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో వర్షపాతం లోటు కూడా తక్కువగా ఉందని మంత్రి పేర్కొన్నారు అయితే రానున్న ఎనిమిది నెలల్లో వర్షం పడకపోవచ్చనే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం శ్రీరాం సాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పీ) చెరువులు ఇతర నీటి వనరుల్లో అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం కాపాడుకోవాలని స్పష్టం చేశారు దక్షిణ తెలంగాణలోని నల్గొండ ఖమ్మం మహబూబ్‌నగర్ వంటి జిల్లాల్లో పరిస్థితులు మరింత సమస్యాత్మకంగా ఉన్నాయని జగిత్యాల జిల్లాలోనూ నీటి వినియోగంపై ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు ప్రస్తుత ఖరీఫ్ పంటలను సాధ్యమైనంత వరకు కాపాడేందుకు మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు అవసరమైతే పొరుగు రైతుల బోర్ల నుంచి నీటిని అందించే అవకాశాలను పరిశీలించి రైతుల మధ్య సమన్వయం కల్పించాలని తెలిపారు రైతుల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని రైతులు ఎదుర్కొనే సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు .

ఉద్యాన పంటలు, కూరగాయల సాగును పెంచాలి

ఉద్యాన పంటల సాగును విస్తరించేందుకు రైతులను ప్రోత్సహించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు కూరగాయలు ఇతర ఉద్యాన పంటల సాగు ద్వారా రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు కోతుల సమస్య ఉన్న ప్రాంతాల్లో సౌర విద్యుత్‌తో పనిచేసే ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకునే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు సౌర ఫెన్సింగ్‌కు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్న విషయాన్ని రైతులకు వివరించాలని సూచించారు ఆయిల్‌పామ్ కూరగాయల సాగును కూడా ప్రోత్సహించాలని ఆదేశించారు గ్రామాల్లో చిన్న సమస్య తలెత్తినా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు క్షేత్ర స్థాయి సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన అధికారులు సమన్వయంతో పని చేసి కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు గత ఆరు నెలల్లో పొరుగు జిల్లాల్లో కూరగాయల సాగు విస్తీర్ణం పెరిగిందని అదే విధంగా జగిత్యాల జిల్లాలోనూ సాగు పెరిగేలా లక్ష్యాలను సవరించి కార్యాచరణ రూపొందించాలన్నారు.జిల్లాలో సుమారు 14 లక్షల జనాభాకు ప్రస్తుత కూరగాయల సాగు సరిపోవడం లేదని, సాగు విస్తీర్ణం పెరగడం వల్ల రైతుల ఆదాయం కూడా మెరుగుపడుతుందని తెలిపారు భూగర్భ జలాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఉద్యాన పంటలు, సూక్ష్మ సేద్యం పై ప్రత్యేక దృష్టి

జిల్లాలో 37,517 ఎకరాల్లో పండ్ల తోటలు ఉండగా, అదనంగా 86 ఎకరాల్లో పూల సాగు ఉందని కలెక్టర్ వివరించారు పసుపు 10,200 ఎకరాల్లో సాగవుతుండగా కోతలు 2027 ఫిబ్రవరి–మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు ఆయిల్ పామ్ సాగులో 2,229 మంది రైతులు 5,448 ఎకరాల్లో సాగు చేస్తున్నారని తెలిపారు మల్లాపూర్‌లో 588.75 ఎకరాలు మేడిపల్లిలో 537.10 ఎకరాలు రాయికల్‌లో 512.65 ఎకరాలు జగిత్యాల రూరల్‌లో 453.35 ఎకరాలు గొల్లపల్లిలో 399.93 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోందన్నారు జిల్లాలో కూరగాయల సాగు 632 ఎకరాల్లో ఉందని అందులో టమాటా బెండ వంకాయ వంటి కూరగాయలు 431 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు పేర్కొన్నారు

పశువులకు మేత, నీటి సదుపాయాలు

జిల్లాలో 2.49 లక్షల పశు యూనిట్లు ఉన్నాయని 180 రోజుల అవసరాలకు 2.242 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందని కలెక్టర్ వివరించారు ప్రస్తుతం 3.821 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉండటంతో 1.579 లక్షల మెట్రిక్ టన్నుల మిగులు ఉందన్నారు పశువుల నీటి తొట్లు 455 ఉండగా, 250 మాత్రమే పని చేస్తున్నాయని 205 తొట్లకు మరమ్మతులు అవసరమని తెలిపారు అదనంగా 105 కొత్త నీటి తొట్లు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు పాడైపోయిన నీటి తొట్లకు మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట కొత్తవి నిర్మించాలని పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉంచాలని సబ్సిడీపై చాఫ్ కట్టర్లు అందించాలని సూచించారు గర్భిణీ పశువులకు రోజుకు ఒక కిలో దాణా అందించడం పశువుల బీమా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు

భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు

2026 సెప్టెంబర్‌లో జిల్లాలో సగటు భూగర్భ జలమట్టం 3.65 మీటర్ల లోతులో నమోదైందని 2025 సెప్టెంబర్‌తో పోలిస్తే 1.32 మీటర్ల మేర నీటి మట్టం తగ్గిందని కలెక్టర్ వివరించారు జిల్లాలో 85,974 బోర్లు ఉండగా 62 శాతం పనిచేస్తున్నాయని 34 శాతం బోర్లలో తక్కువ నీటి దిగుబడి వస్తోందని 4 శాతం బోర్లు ఎండిపోయాయని తెలిపారు కోడిమ్యాలలో భూగర్భ జలమట్టం 10.23 మీటర్లు కోరుట్లలో 8.22 మీటర్లు జగిత్యాల పట్టణంలో 7.82 మీటర్లు మల్యాలలో 7.60 మీటర్ల లోతులో ఉందన్నారు గత ఏడాదితో పోలిస్తే కోరుట్లలో 3.19 మీటర్లు జగిత్యాల పట్టణంలో 3.42 మీటర్లు మల్యాలలో 3.30 మీటర్ల మేర నీటి మట్టం తగ్గినట్లు వివరించారు.

విద్యుత్ సరఫరా పై నిరంతర పర్యవేక్షణ

వ్యవసాయానికి రోజుకు 10 గంటల వరకు విద్యుత్ సరఫరా జరుగుతోందని సాధారణంగా ఉదయం 7.15 గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు సరఫరా ఉంటుందని కలెక్టర్ వివరించారు వ్యవసాయ విద్యుత్ డిమాండ్ రోజుకు సుమారు 220 మెగావాట్లుగా ఉందని జిల్లాలో 16,264 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 1,41,492 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే సెప్టెంబర్‌లో విద్యుత్ వినియోగం 33.32 శాతం అక్టోబర్ 1 నుంచి 15 వరకు 61.89 శాతం పెరిగిందని వివరించారు పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ లైన్లను నిరంతరం పర్యవేక్షించాలని అంతరాయాలు లేకుండా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లాలో తొమ్మిది కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం కొనసాగుతోందని కథలాపూర్ 132 కేవీ సబ్ స్టేషన్ ను 220 కేవీ స్థాయికి పెంచే పనులను 2027 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు సౌర విద్యుత్‌కు సంబంధించి 1,068 కనెక్షన్లు 12.68 మెగావాట్ల సామర్థ్యం ఉండగా 26.32 లక్షల రూపాయలు జమ చేసినట్లు వివరించారు

నీటి సంరక్షణ పనులతో ఉపాధి కల్పన

జిల్లాలో 1,98,066 ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉండగా 99,491 క్రియాశీలంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు మొత్తం 2,79,900 మంది కూలీలకు గాను 1,37,273 మంది క్రియాశీలంగా ఉన్నారని వివరించారు ప్రస్తుతం 4,527 పనులు కొనసాగుతున్నాయని ప్రతి గ్రామపంచాయతీలో రోజుకు సుమారు 30 మంది చొప్పున మొత్తం 11,300 మంది కూలీలు పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ముందస్తు ఏర్పాట్లు

జిల్లాలో ఇప్పటి వరకు 22 డెంగ్యూ కేసులు ఒక మలేరియా కేసు నమోదయ్యాయని వడదెబ్బతో మరణాలు సంభవించలేదని కలెక్టర్ వివరించారు 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరాలు వడదెబ్బ చికిత్స కోసం ప్రత్యేక వార్డులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు ప్రస్తుతం 4,09,661 ఓఆర్ఎస్ ప్యాకెట్లు 11.4 లక్షల పారాసిటమాల్ 500 మిల్లీగ్రాముల మాత్రలు 29,870 డెంగ్యూ నిర్ధారణ కిట్లు 46,310 మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు నీటి వనరుల్లో క్లోరినేషన్ చేయడం సురక్షిత తాగునీరు అందించడం అవసరమైన చోట తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేయడం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అధికారులు యాసంగి సాగు ప్రణాళికను రూపొందించాలన్నారు వ్యవసాయ శాఖ ఇప్పటికే యాసంగిలో రెండు లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని ప్రతిపాదించిందని ప్రస్తుత పరిస్థితుల్లో ఆ లక్ష్యాన్ని ఎలా సాధిస్తారో సమీక్షించుకోవాలని సూచించారు చెరువులు ఎండిపోతున్నాయని భూగర్భ జలాలు తగ్గుతున్నాయని ఎస్ఆర్ఎస్పీ నుంచి నీటి విడుదల ఉండదని పేర్కొంటూ ఈ పరిస్థితుల్లో వరి సాగును ప్రోత్సహించకూడదని స్పష్టం చేశారు యాసంగిలో కనీసం 10 ఎకరాల్లో కూడా వరి సాగును ప్రోత్సహించకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు (ఎంఆర్ఓలు) వ్యవసాయ అధికారులు (ఏఓలు) ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ఆయుష్ శాఖలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం!

ఐదు విభాగాల్లో ఆరు పోస్టుల భర్తీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 22 (వుదయం ప్రతినిధి) :

జిల్లా ఆయుష్ శాఖలో నేషనల్ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం) ద్వారా అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ఈ నెల 23వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి 29వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

ఖాళీల వివరాలు ఇవీ..

– పీజీ మెడికల్ ఆఫీసర్ – 1
– ఆయుష్ మెడికల్ ఆఫీసర్ – 2
– డైటీషియన్ – 1
– సైకలాజికల్ కౌన్సిలర్ – 1
– యోగా ప్రొఫెషనల్ – 1

పోస్టులకు సంబంధించిన అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం జిల్లా అధికారిక వెబ్‌సైట్ rajannasircilla.telangana.gov.in ను సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

పోలీస్ కార్యాలయంలో పండుగ సాయన్న జయంతి

ఎస్పీ మహేష్ బి.గితే నివాళులు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి) :

పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజానికి పండుగ సాయన్న అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సీఐ రవి, ఆర్ఐ రమేష్, ఎస్ఐ కిరణ్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌నినో గండాన్ని అధిగమిద్దాం – తక్కువ నీటితో కూరగాయల సాగును ప్రోత్సహిద్దాం!

- నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి
- జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాంప్రసాద్

పెద్దపల్లి, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో సాగయ్యే కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని పెద్దపల్లి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యాంప్రసాద్ రైతులకు సూచించారు. రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా బెండ, అలసంద, గోరుచిక్కుడు, వంగ, ముసగ, చిలగదుంపతో పాటు అధిక ఉష్ణోగ్రతలను తట్టుకోగల సాహూ వంటి టమాటా రకాలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలని సూచించారు. కూరగాయల సాగులో నేల నుంచి నీటి ఆవిరి నష్టాన్ని తగ్గించేందుకు మల్చింగ్ షీట్లను తప్పనిసరిగా వినియోగించాలని, తద్వారా నేలలో తేమను ఎక్కువకాలం నిలుపుకోవడంతో పాటు కలుపు మొక్కల పెరుగుదలను కూడా నియంత్రించవచ్చని వివరించారు. ప్రస్తుత నీటి కొరత పరిస్థితుల్లో పారుదల పద్ధతిలో నీటిని వృథా చేయకుండా, బిందు సేద్యం (డ్రిప్), తుంపర సేద్యం (స్ప్రింక్లర్) పద్ధతులను మాత్రమే అనుసరించాలని రైతులకు సూచించారు. నీటి లభ్యతను బట్టి పంట విస్తీర్ణాన్ని నిర్ణయించుకోవాలని, నేలలో తేమను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మేరకే నీటిని అందించాలని తెలిపారు. "అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, సరైన పంటలను ఎంచుకుంటే వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది" పేర్కొన్నారు. నీటి పొదుపు సాంకేతికతలను అవలంబించాలని, పంటల ఎంపిక మరియు సాగు యాజమాన్యంపై అవసరమైన సాంకేతిక సలహాల కోసం సమీప ఉద్యానవన అధికారులను సంప్రదించాలని కోరారు.

జనగణనలో తప్పులకు తావివ్వొద్దు!

- ప్రతి కుటుంబానికి సంబంధించిన 40 ప్రశ్నలకు కచ్చితమైన వివరాల సేకరణ
- జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్, కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 22 (వుదయం ప్రతినిధి)

జనగణన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా సేకరించాలని జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జనగణన–2027 రెండో దశ జనాభా గణన నిర్వహణపై గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు,ఎన్యూమరేటర్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారుల నుంచి వివరాలు సేకరించి హౌస్ లిస్టింగ్ బ్లాకులను ఆధునీకరించాలని ఆదేశించారు. 800 మందికి మించి జనాభా ఉన్న ప్రాంతాల్లో కొత్త ఎన్యూమరేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు,జనగణన జాతీయ ప్రాధాన్య కార్యక్రమమని, ప్రతి కుటుంబం, వ్యక్తికి సంబంధించిన 40 ప్రశ్నల వివరాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. గణన సిబ్బందికి అవసరమైన సూచనలు అందించి, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనగణన అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి సంపత్‌కుమార్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం!

- 31వ వార్డు లో 6నెలలుగా ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్‌పై పట్టించుకోని అధికారులు
- దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలతో ప్రజలకు ప్రమాదం!
- లో వోల్టేజ్ సమస్యతో వార్డు ప్రజల ఇబ్బందులు
- విద్యుత్ శాఖ తీరుపై కౌన్సిలర్ ఎలుగూరి శ్వేత కిరణ్ ఆగ్రహం

కోరుట్ల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ 31వ వార్డులో విద్యుత్ సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి వార్డులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను మరోచోటికి మార్చాలని గత 6 నెలలుగా విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంపై 31వ వార్డు కౌన్సిలర్ ఎలుగూరి శ్వేతా కిరణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఇంతకాలం గడిచినా స్పందించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు

ఆరు నెలలుగా ట్రాన్స్‌ఫార్మర్ మార్పు కోసం విజ్ఞప్తులు

31వ వార్డులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను షిఫ్ట్ చేయాలని గత 6 నెలలుగా సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లున్నామని కౌన్సిలర్ ఎలుగూరి శ్వేత కిరణ్ తెలిపారు ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాల్సిన అవసరాన్ని అధికారులకు వివరించినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్న అంశాలపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో భాగంగా విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులపై ఉందని ఆమె పేర్కొన్నారు ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ విషయంలో ఇకనైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడిసమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు.. ప్రమాదం పొంచి ఉందనే ఆందోళన

31వ వార్డులో కొన్ని విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్న స్థితిలో ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారని కౌన్సిలర్ తెలిపారు దెబ్బతిన్న స్తంభాల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారని పేర్కొన్నారు విద్యుత్ స్తంభాల పరిస్థితిని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాదాలకు అవకాశం లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరారు విద్యుత్ వ్యవస్థలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తించినప్పుడు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే అప్రమత్తమై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు ప్రజల ప్రాణాలకు ముప్పు కలగకుండా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను వెంటనే పరిశీలించి అవసరమైన చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

లో వోల్టేజ్ సమస్యతో ప్రజలకు ఇబ్బందులు

ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ సమస్యతో పాటు 31వ వార్డులో లో వోల్టేజ్ సమస్య కూడా ఉందని కౌన్సిలర్ ఎలుగూరి శ్వేత కిరణ్ తెలిపారు విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సమస్యల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆమె అన్నారు.

ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి

ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఎలుగూరి శ్వేత కిరణ్ తెలిపారు అదే విధంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత అని అన్నారు గత ఆరు నెలలుగా ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ కోసం విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి 31వ వార్డులోని సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాలని కోరారు

ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ స్తంభాల మరమ్మతులు తక్షణమే చేపట్టాలి

31వ వార్డులోని ట్రాన్స్‌ఫార్మర్‌ను షిఫ్ట్ చేయడంతో పాటు దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేపట్టాలని లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్ ఎలుగూరి శ్వేత కిరణ్ విద్యుత్ శాఖ అధికారులను కోరారు ప్రజల భద్రతకు ప్రాధాన్యత నిస్తూ విద్యుత్ వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని సూచించారు ఆరు నెలలుగా కొనసాగుతున్న ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ సమస్యకు అధికారులు ఎప్పుడు పరిష్కారం చూ

తెలంగాణ పోరాటయోధులు సాయన్న జయంతి వేడుకలు

రామడుగు, అక్టోబర్22(వూదయం ప్రతినిధి)

తెలంగాణ రాబిన్ హుడ్ పోరాట యోధులు పండగ సాయన్న అని పలువురు వ్యక్తులు అన్నారు. రామడుగు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సదర్ పెద్ద మనిషి రాగం లచ్చన్న ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ చౌరస్తాలో గురువారం పండగ సాయన్నముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సాయన్నవిగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం కేకు కట్ చేసి పంపిణీ చేశారు. నిజాం కాలంలో భూస్వాములు పెత్తందారులు పటేల్లు కర్ణాలు దోపిడీలు ఆగడాల నుంచి రక్షణ కల్పించిధాన్యాగారాలను కొల్లగొట్టి పేద ప్రజలకు పంచి వారి ఆకలి తీర్చిన విప్లవ వీరుడని కొనియాడారు. పండుగ సాయన్న ముదిరాజ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఉత్తం రాయమల్లు, జిట్టవేణి అంజిబాబు, రాగం వెంకటి, ఈగ రాజేశం, మామిడి తిరుపతి, జిట్టవేణి రమేష్, మామిడి రాజు,ఉత్తేము కనుకయ్య మామిడి సుదర్శన్, సామంతుల మునీందర్, పెసరి రాజమౌళి, బసరవేణి లక్ష్మణ్, మామిడి తిరుపతి, రాగం సతీష్, మామిడి సాయితేజ, మన్నే మధు,బోయిని తిరుపతి, మామిడి అంజి, ఉత్తేము కుమార్ వార్డు సభ్యులు మామిడి శ్రావణ్ కుమార్,సామంతుల సుజాత తిరుపతి నీలం అరుణ లక్ష్మణ్ కారు పాకల నరేష్ పాల్గొన్నారు.

కొమురం భీంకు కంది శ్రీనివాసరెడ్డి నివాళులు

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొమురం భీం చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. కొమురం భీం జయంతిని పురస్కరించుకొని గురువారం ఆదిలాబాద్‌లోని కొమురం భీం చౌక్‌లో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల సాధన కోసం కొమురం భీం పోరాడారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆదివాసీలు విద్య, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రంగినేని శాంతన్‌రావు, కొండ గంగాధర్, దర్శనాల అశోక్, విఠల్‌రెడ్డి, తమ్మల చందు, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, మహమూద్, క్యాతం శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సింహ గర్జన విజయవంతం కావడంపై కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

ఇటీవల గోదావరిఖనిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ సింగరేణి సింహ గర్జన కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, దాసరి ప్రశాంత్ రెడ్డి గార్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు సింగరేణి సింహ గర్జన సభ విజయవంతంలో భాగస్వాములైన దాసరి ప్రశాంత్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సభ విజయవంతానికి చేసిన కృషిని ప్రశంసించారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో నాయకులు, కార్యకర్తలు చూపిన ఐక్యత, నిబద్ధత అభినందనీయమని పేర్కొన్నారు.

ధర్మపురిలో పద్మశాలి పట్టణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

అధ్యక్షులుగా గుడ్ల రవీందర్ ఎన్నిక

ధర్మపురి,అక్టోబర్ 22(వుదయం ప్రతినిధి):

ధర్మపురి పట్టణ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.స్థానిక పద్మశాలి సంఘ భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కులబాంధవులందరి ఏకాభిప్రాయంతో నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు ప్రకటించారు.సంఘం అధ్యక్షులుగా గుడ్ల.రవీందర్,కార్యదర్శిగా భోగ మల్లేష్,కోశాధికారిగా బైరి మల్లేష్,ఉపాధ్యక్షులుగా మెరుగు రమేష్,సంయుక్త కార్యదర్శిగా వేముల రాజన్నలు ఎన్నికైనట్లు సంఘం వర్గాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకంతో సంఘం అభివృద్ధికి,పట్టణంలోని పద్మశాలి కుటుంబాల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కులబాంధవులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీకి ఘనంగా పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

రైతులు విక్రయించే పత్తిలో తేమ శాతాన్ని కచ్చితంగా నిర్ధారించి, ప్రభుత్వ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు గురువారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో వ్యవసాయ విస్తరణ అధికారులకు నూతన పత్తి తేమ పరీక్ష యంత్రాలను అందజేశారు. పత్తి కొనుగోళ్లలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా తేమ శాతాన్ని పరీక్షించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడీ గజానంద్, మండల వ్యవసాయ అధికారి నగేష్ రెడ్డి, సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి విట్టల్, ఏఈవోలు శివ చరణ్, వీర, హేమంత్‌తో పాటు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నేత శేఖర్ రెడ్డి మదిన వేడుకలు

కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు తిరుమల గంగాధర్

కోరుట్ల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష భర్త శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎకిన్ పూర్ గ్రామంలో గల వారి స్వగృహంలో నిర్వహించగా ఇట్టి జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లు విచ్చేసి కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ శేఖర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు అనంతరం శేఖర్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా ఓ మొక్కను నాటారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తన పుట్టినరోజు సందర్భంగా ఓ మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించాలని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడమే ప్రధాన లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి నాయకులు తెడ్డు విజయ్ లక్ష్మణ్ శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదరి లక్ష్మణ్

కోరుట్ల అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏకిన్ పూర్ గ్రామం కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాదరి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఏకిన్ పూర్ గ్రామం కోరుట్ల మున్సిపల్ లో విలీనమైన అనంతరం మొట్టమొదటిసారి 6వ వార్డు ఎస్సీ (మహిళా) గా రిజర్వ్ అవ్వగా తాము మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడం జరిగిందన్నారు ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదని.కాంగ్రెస్ పార్టీ సింబల్ పై పోటీ చేయడానికి కూడా చాలామంది సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు అయినప్పటికీ తాము పోటీ చేయగా అందరి సహకారంతో స్వల్ప ఓట్లతో ఓటమి చెందామని తెలిపారు అయినా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్నామని పార్టీ కార్యక్రమాలకు జన సమీకరణ చేశామని గుర్తు చేశారు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు పోటీ చేయగా ఆయన గెలుపు కోసం అహర్నిశలు పని చేశామని తెలిపారు పార్టీని నమ్ముకున్న తాము చాలా ఆర్థికంగా రాజకీయంగా వెనుక పడడం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు జువ్వాడి నర్సింగరావు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు కోరుట్ల పట్టణ పరిధిలోని 33వ వార్డుల్లో ఎక్కడ కూడా లీడ్ రాలేదని 6వ వార్డు ఎకిన్ పూర్ లో 50 ఓట్ల అధిక్యం తీసుకురావడం జరిగిందని తెలిపారు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి దగ్గరుండి ఓట్లు వేయించామన్నారు అయినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగా సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ మహిళ అభ్యర్థిగా పోటీ చేసి డబ్బులు పోగొట్టుకొని కూడా పార్టీ కోసం మేము పని చేయడం జరిగిందని గుర్తు చేశారు ఇప్పుడు పార్టీ అవలంబిస్తున్న వైఖరి పట్ల ఆవేదన చెంది కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగిందన్నారు ఇంతకాలం నాకు సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాత గెజిట్ ప్రకారమే రైల్వే లైన్ నిర్మించాలి

ప్రధాని మోదీకి పోస్ట్‌కార్డుల ఉద్యమం..
యువజన కాంగ్రెస్ నేత సామ రూపేష్ రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

మహారాష్ట్రలోని గడ్చందూర్ నుంచి బేల, జైనథ్ మీదుగా ఆదిలాబాద్ వరకు పాత గెజిట్ ప్రకారం రైల్వే లైన్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పోస్ట్‌కార్డుల ఉద్యమం చేపట్టారు. బేల మండలం కొబ్బూర్ గ్రామంలో ప్రజలను చైతన్యపరుస్తూ ప్రధాని మోదీకి పోస్ట్‌కార్డులు పంపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారమే రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని సామ రూపేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మార్గంలో రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో సులభంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు ఈ అంశంపై స్పందించకపోవడం విద్దూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తమ స్వలాభాలను పక్కనపెట్టి ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బేల మండల అధ్యక్షుడు కన్య రాజుతో పాటు తేజరావు, దత్త చేవాన్, రమేశ్, షేక్ అసేన్, భాస్కర్, సోహన్, స్వప్నిల్, గులాబ్, మధుకర్, అతుల్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికి క్వింటాలుకు రూ.12 వేలు ఇవ్వాలి

సీపీఎం జిల్లా నాయకుల డిమాండ్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

పత్తికి క్వింటాలుకు కనీసం రూ.12 వేల ధర చెల్లించాలని సీపీఎం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆదిలాబాద్ పత్తి మార్కెట్‌ను సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బండి దత్తాత్రి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు లంక రాఘవులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామన్న సందర్శించారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించి, రైతులకు లభిస్తున్న ధరల వివరాలను తెలుసుకున్నారు. ఆదిలాబాద్ పత్తి మార్కెట్‌లో కొనుగోళ్ల ప్రారంభం కావడం సంతోషకరమని, అయితే ప్రైవేటు వ్యాపారులు క్వింటాలుకు రూ.9,260 మాత్రమే చెల్లించడం రైతులకు న్యాయం కాదని పేర్కొన్నారు. ఇతర మార్కెట్లలో పత్తికి అధిక ధర లభిస్తోందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో పత్తి దిగుబడులు తగ్గడంతోపాటు పెట్టుబడి ఖర్చులు పెరిగాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో క్వింటాలుకు కనీసం రూ.12 వేల ధర చెల్లిస్తేనే రైతులకు గిట్టుబాటు అవుతుందని పేర్కొన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు.

దుబాయ్ లో బతుకమ్మ వేడుకలపై చర్చ.!

- సమన్వయం,పారదర్శకత లోపంతో విమర్శలు
- ప్రభుత్వ నిర్వహణపై సమీక్షకు ప్రవాసీయుల డిమాండ్

రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 22 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ఇటీవల దుబాయ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా నిర్వహించింది.ఈ నేపథ్యంలో కార్యక్రమ నిర్వహణ,ఆహ్వానాల పంపిణీ,సమన్వయం,ఖర్చుల వివరాలపై చర్చ మొదలైంది.దుబాయ్ లో నిర్వహించిన ఈ బతుకమ్మ వేడుకల్లో ఆశించిన స్థాయిలో ప్రవాస తెలంగాణ సమాజం స్పందించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతుండటంతో నిర్వహణ తీరుపై సమీక్ష జరగాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పోస్టర్ మూడుసార్లు మారడంపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున దుబాయ్ ఎన్ఆర్ఐ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తికి అధికారిక ఆహ్వానం అందలేదనే అంశం కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది.ప్రభుత్వ ప్రతినిధులు కార్యక్రమం ముగిసిన వెంటనే తిరిగి వెళ్లాల్సి రావడానికి కారణాలేమిటన్న ప్రశ్నలు సైతం వ్యక్తమవుతున్నాయి.కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు ఎవరికి,ఏ ప్రాతిపదికన అప్పగించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ప్రచారం,ఆహ్వానాల పంపిణీలో లోపాలు జరిగాయా..! ప్రవాస తెలంగాణ సంఘాలు,కార్మిక ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతవరకు ఉందనే అంశాలపై స్పష్టత అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా దుబాయ్ లో నిర్వహించిన వేడుకల కార్యక్రమానికి అయిన ఖర్చు,నిధుల వనరులు, వినియోగంపై వివరాలు వెల్లడించాలనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.అయితే నిధుల దుర్వినియోగానికి సంబంధించి ధ్రువీకరించిన ఆధారాలు అందుబాటులో లేనందున ఈ అంశంపై నిర్వాహకుల అధికారిక వివరణ కీలకంగా మారింది.బతుకమ్మ పండగ తెలంగాణ ఆత్మగౌరవానికి,సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక.గల్ఫ్‌లోని తెలంగాణ కార్మికులు,ప్రవాస కుటుంబాల భాగస్వామ్యంతో ఇలాంటి వేడుకలను రాజకీయాలకు అతీతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.దుబాయ్ బతుకమ్మ వేడుకపై తలెత్తిన ప్రశ్నలకు నిర్వాహకులు సంబంధిత ప్రభుత్వ ప్రతినిధులు స్పందించి నిర్వహణ తీరుపై సమీక్ష చేపడతారా.!భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల్లో సమన్వయం, పారదర్శకతను మరింత మెరుగుపరుస్తారా..? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు.. మిరుదొడ్డి ఎస్ఐ సతీష్
- పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన నిందితుల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

దుబ్బాక ప్రతినిధి మిరుదొడ్డి, అక్టోబర్ 22, వుదయం:

గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, విధుల్లో ఉన్న పోలీసులకు ఆటంకం కలిగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మిరుదొడ్డి ఎస్ఐ ఎ. సతీష్ హెచ్చరించారు. గ్రామాల్లో ఏవైనా గొడవలు, సమస్యలు తలెత్తితే ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుడికందుల గ్రామంలో ఈ నెల 20వ తేదీ రాత్రి నర్సింలు కుటుంబ సభ్యులకు, సుకూరి విజయ్‌కు మధ్య గొడవ జరిగింది. ఈ ఘటనలో నర్సింలు కుమారుడు యాదగిరి థమ్స్ అప్ సీసాలు ఉన్న ట్రేతో విజయ్ తలపై కొట్టడంతో అతనికి రక్తగాయాలయ్యాయి. అనంతరం పలువురు నర్సింలు ఇంటి వద్ద గుమిగూడి గొడవకు దిగారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని,అక్కడ గుమిగూడిన వారిని వెళ్లిపోవాలని ఆదేశించారు. అయినప్పటికీ వారు పోలీసుల ఆదేశాలను ధిక్కరించి అల్లరికి పాల్పడటంతో పాటు, విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకుని చేతులతో నెట్టేస్తూ అసభ్య పదజాలంతో దూషించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై మిరుదొడ్డి ఎస్ఐ ఎ. సతీష్ కేసు నమోదు చేశారు. ఈ నెల 22న నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని ఎస్ఐ సూచించారు.

ఎస్పీ అఖిల్ మహాజన్‌కు దుర్గం శేఖర్ దసరా శుభాకాంక్షలు

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 22:

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సన్మానించి, పూలగుచ్ఛం అందజేసి విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఎస్పీ అఖిల్ మహాజన్ అందిస్తున్న సేవలను దుర్గం శేఖర్ అభినందించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేస్తున్న తన కుమారుడు దుర్గం రిషిత్‌ను ఎస్పీకి పరిచయం చేశారు. రిషిత్‌కు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో మేకల జితేందర్, మాధస్తు మహేందర్, రాహుల్, రఘునాథ్, ఆడే పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చిన ప్రజావీరుడు పండుగ సాయన్న

కేసీఆర్ నగర్ ఫేజ్–2లో పండుగ సాయన్న జయంతి వేడుకలు

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 22)

ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం, ప్రజావీరుడు పండుగ సాయన్న జయంతిని కేసీఆర్ నగర్ ఫేజ్–2లో గురువారం జరిగాయి. సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ప్రజా వీరుడు, తెలంగాణ రాబిన్ హుడ్ గా పిలవబడే పండుగ సాయన్న నిజాం నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా అణగారిన వర్గాల ఆకలి తీర్చేందుకు ఆనాడు నిజం ప్రభువుల ధాన్యం కారాగాన్ని కొలగొట్టి వాటిని పేదలకు పంచి పెట్టేవాడు అని అన్నారు. ధనవంతుల నుండి, పెట్టు బడుదారుల వ్యవస్థ నుండి భూస్వాముల నుండి, అణగారిన వర్గాలను అణిచివేతకు గురి కాకుండా వారి పై తిరుగుబాటు చేశాడన్నారు. తెలంగాణ ప్రాంత వాసిగా మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టిన పండుగ సాయన్న నిజాం పాలన పై అలుపెరుగని పోరాటం చేశాడని ఆయన చిన్నప్పటి నుండే పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప మహనీయుడని ముదిరాజ్ బంధువులు పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకర్, మణి, నరేష్, మనోజ్, లక్ష్మి నారాయణ, కుమార్, రజిని, కార్తీక్, కృష్ణ, వసుంధర, కార్తీక్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై కందులు, శనగలు పంపిణీ చేసిన ఏవో సాయికిరణ్

- యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సాహం
- నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 22 (వుదయం):

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోతున్న నేపథ్యంలో యాసంగిలో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలని ప్రభుత్వం రైతులకు సూచించింది. ఇందులో భాగంగా నాగిరెడ్డిపేట మండలంలో రైతులకు సబ్సిడీపై కందులు, శనగ విత్తనాలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి (ఏవో) సాయికిరణ్ తెలిపారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని కందులు, శనగలు, నువ్వులు, పెసలు, మినుములు, కుసుమ వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు లక్ష్మణ్ ఠాగూర్, దివిటి కిష్టయ్య, రైతులు పాల్గొన్నారు.

తాళ్లపేటలో వాహనాల తనిఖీలు

డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ రాజవర్ధన్

దండేపల్లి: అక్టోబర్ 22 (వుదయం విలేకరి)

మండలం తాళ్లపేట గ్రామంలో గురువారం సాయంత్రం పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు.దండేపల్లి ఎస్ఐ గుండేటి రాజవర్ధన్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగాయి.ఈ సందర్భంగా గ్రామ సమీపంలో వాహనాలను ఆపి,సరైన ధ్రువీకరణ పత్రాలు వాహన బీమా, ఆర్సీ,లైసెన్స్ మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించారు. అంతేకాకుండా,రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని వాహన దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజవర్ధన్ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కార్లు నడిపే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని,ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,నంబర్ ప్లేట్లు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ప్రయాణికుల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పల్లె వంశీకృష్ణ గౌడ్ నియామకం

వుదయం, సిద్దిపేట / దుబ్బాక ప్రతినిధి :

సిద్దిపేట జిల్లా బీజేపీ అధికార ప్రతినిధిగా దుబ్బాక పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు, న్యాయవాది పల్లె వంశీకృష్ణ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు సూచన మేరకు ఈ నియామకం చేపట్టినట్లు జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ తెలిపారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వంశీకృష్ణ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా, బీజేపీ దుబ్బాక నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా పనిచేసి పార్టీకి సేవలందించారని పేర్కొన్నారు.

అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే రేసులో గడదాసు వెంకటేశ్వర్లు?

- వంగూర్, చారగొండ మండలాలలో పర్యటన
- బీఆర్ఎస్ ము